ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNESDAY 21TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 290 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 21 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 290 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## హైదరాబాద్ సమీపంలో పెద్దపులి సంచారం



# తెలంగాణతో కలిసి పనిచేస్తాం



**దావోస్ వేదికగా పలు అంతర్జాతీయ సంస్థల హామీ**
**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందంతో సంస్థల ప్రతినిధుల భేటీలు**
**ఏఐలో భాగస్వామ్యానికి రాయల్ ఫిలిప్స్‌ఆసక్తి**
**హైదరాబాద్‌లో నాలెడ్జ్ హబ్ ఏర్పాటుపై చర్చ**
**ఇజ్రాయెల్? ఇన్నోవేషన్? చైర్మన్?తో సీఎం భేటీ**
**ట్రాఫిక్?, సైబర్? సెక్యూరిటీ, స్టార్ట్?పలపై గూగుల్? ఆసక్తి**
**జీసీసీ ఏర్పాటును పరిశీలిస్తామన్న యూనిలీవర్?**
**ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి పని చేస్తామన్న యూఏఈ**
**స్కిల్ వర్సిటీతో భాగస్వామ్యానికి సౌదీ సంస్థ ఆసక్తి**
**ఏఐతో మెరుగైన పౌర సేవలు: సీఎం రేవంత్?రెడ్డి**
**దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ప్రసంగం**
**తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి**
**పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు**

హైదరాబాద్, జనవరి 20:

పలు అంతర్జాతీయ సంస్థలు వివిధ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి, రాష్ట్రంలో తమ కార్యాలయాలు ప్రారంభించడానికి ముందుకొచ్చాయి. ప్రముఖ హెల్త్?టెక్? సంస్థ రాయల్? ఫిలిప్స్?, ప్రపంచ టెక్? దిగ్గజం గూగుల్?, యూనిలీవర్?, సౌదీ అరేబియాకు చెందిన ఎక్స్?పర్టయిజ్? వంటి సంస్థలు తెలంగాణతో భాగస్వామ్యం అయ్యేందుకు ఆసక్తి కనబరిచాయి. ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్?) సదస్సులో పాల్గొనడానికి దావోస్? వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్? ప్రతినిధుల బృందం మంగళవారం పలు కీలక సమావేశాలు నిర్వహించింది. వివిధ రంగాలకు చెందిన కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు ఈ సమావేశాల్లో పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. తొలుత ఇజ్రాయెల్? ఇన్నోవేషన్? అథారిటీ చైర్మన్? అలోన్? స్టోపెల్?తో సీఎం రేవంత్? భేటీ అయ్యారు. వ్యవసాయం, వాతావరణ మార్పులకు సంబంధించిన ఇన్నోవేషన్? స్టార్ట్?పలకు సహకారాలపై విస్తృతంగా చర్చించారు. కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్? ఇంటెలిజెన్స్?), డీప్?టెక్? ఇన్నోవేషన్?తోపాటు హెల్త్?టెక్?, అగ్రి-టెక్?, సైబర్? సెక్యూరిటీ, ఏరోస్పేస్? వంటి సాంకేతిక రంగాల్లో తెలంగాణ స్టార్ట్?పలకు ఇజ్రాయెల్? మద్దతు ఇవ్వడంతోపాటు భాగస్వామ్యం పంచుకోవాలని చర్చల్లో నిర్ణయించారు.

ఏఐ రంగంలో రాయల్? ఫిలిప్స్? ఆసక్తి..

ఏఐ రంగంలో తెలంగాణతో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రముఖ హెల్త్?టెక్? సంస్థ రాయల్? ఫిలిప్స్? ఆసక్తి కనబరిచింది. హైదరాబాద్?లో నాలెడ్జ్? హబ్? ఏర్పాటు అవకాశాలపై కూడా చర్చించేందుకు ముందుకొచ్చింది. సీఎం రేవంత్? బృందంతో భేటీలో రాయల్? ఫిలిప్స్? వైస్? ప్రెసిడెంట్?, గ్లోబల్? హెడ్? జాన్? విల్లెమ్? స్కీజ్?గ్రాండ్? మాట్లాడుతూ.. ఏఐ రంగంలో తెలంగాణ చేపడుతున్న కార్యక్రమాలు, ముఖ్యంగా ఆరోగ్య రంగంలో అమలు చేస్తున్న ఏఐ ఆధారిత సేవలు తమను ఆకట్టుకున్నాయన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన 'తెలంగాణ నెక్స్ట్?--జెన్? లైఫ్? సైన్సెస్? పాలసీ 2026--2030' గురించి రాష్ట్ర ప్రతినిధి బృందం వివరించింది. సీఎం రేవంత్?రెడ్డి మాట్లాడుతూ.. ఔషధ తయారీ, పరిశోధనాభివృద్ధి(ఆర్?అండ్?డీ) రంగాల్లో ప్రపంచ స్థాయి, స్థిరమైన పారిశ్రామిక క్లస్టర్?ను తెలంగాణలో నిర్మిస్తున్నామని చెప్పారు. కాగా, వైద్య పర్యాటకానికి హైదరాబాద్? ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్?బాబు అన్నారు. భవిష్యత్తులో హైదరాబాద్?ను ఏఐకి కేంద్రంగా తీర్చి

## 700 కోట్ల ఐడీపీఎల్ భూములు

# అన్యాక్రాంతం

**ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి 14 ఎకరాలు**
**ఐడీపీఎల్, రెవెన్యూ, సర్వే ఉద్యోగులే సూత్రధారులు**
**పోలీసులకు టీజీఐఐసీ జోనల్ మేనేజర్‌ఫిర్యాదు**
**ఇప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేయని పోలీసులు!**




**హైదరాబాద్, జనవరి 20 (ఆంధ్ర జ్యోతి)** : ఐడీపీఎల్? భూముల అన్యాక్రాంతంపై 'తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ (టీజీఐఐసీ)' అధికారులు బాలానగర్? పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరిశ్రమలకు కేటాయించిన భూముల్లో 14 ఎకరాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లాయని తెలిపారు. ఈ మేరకు ఈ నెల 17న టీజీఐఐసీ జోనల్? మేనేజర్? అనురాధ బాలానగర్? పోలీస్? స్టేషన్?లో ఫిర్యాదు చేశారు. ఐడీపీఎల్? జనరల్? మేనేజర్?, ఎస్టేట్? అధికారి భూముల సంరక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నేషనల్? ఇన్?స్టిట్యూట్? ఆఫ్? ఫార్మాస్యూటికల్? ఎడ్యుకేషన్? అండ్? రిసెర్చ్? (ఎన్?ఐపీఈఆర్?) ఉద్యోగుల ప్రమేయం కూడా ఉందని తెలిపారు. ఆ 14 ఎకరాల విలువ ప్రస్తుతం రూ.700 కోట్లు ఉంటుందని అంచనా. ప్రాగా టూల్స్? కంపెనీని ఆనుకొని ఉన్న ఈ భూముల ఆక్రమణకు సహకరించిన వారిలో ప్రైవేటు వ్యక్తులతోపాటు రెవెన్యూ ఉద్యోగుల ప్రమేయంపైనా ఫిర్యాదు చేశారు. కొందరు అధికారులు సహకరించడం

## అవసరమైతే హరీశ్ రావును

# మళ్లీ విచారిస్తాం

తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి హరీశ్ రావు విచారణ ముగిసిన అనంతరం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ మరియు సిట్ (౹ా×ు) చీఫ్ వి.సి. సజ్జనార్ మీడియాకు విచారణకు సంబదించిన వివరాలు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా మాజీ మంత్రి హరీశ్ రావును సిట్ అధికారులు సుమారు 7 గంటల పాటు విచారించారు. విచారణ అనంతరం సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. ఈ కేసులో కీలకమైన అంశాలపై ఆయనను ప్రశ్నించినట్లు



## నేడో, రేపో మునిసిపల్ ఎన్నికల

# నోటిఫికేషన్

### ఎన్నికల ప్రచారం ప్రారంభించాం: మంత్రి కోమటిరెడ్డి

**యాదగిరిగుట్ట/ఆలేరు, జనవరి 20 :** మునిసిపల్? ఎన్నికల నోటిఫికేషన్? బుధ లేదా గురువారం వెలువడవచ్చని మంత్రి కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడిని దర్శించుకున్న తర్వాత, ఆలేరులో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారం మంగళవారం నుంచే ప్రారంభించామని మంత్రి తెలిపారు. మునిసిపల్? ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీకి మద్దతు తెలపాలని దండం



## కార్పొరేట్ శక్తులపై కలిసి

# పోరాడుదాం

**ఆ శక్తులు ప్రజాస్వామ్యానికి సవాళ్లు విసురుతున్నాయి**
**సీపీఐ జాతీయ సెమినార్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి**

ఖమ్మం, జనవరి 20 : మతం అనే సెంటిమెంట్?తో ప్రస్తుతం దేశంలో ఆర్థిక సామాజిక అంశాలను పక్కదోవ పట్టించి.. ప్రజాస్వామ్యానికి సవాళ్లు విసురుతున్న కార్పొరేట్? శక్తులకు వ్యతికంగా కలిసి పోరాటలు చేద్దామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాల్లో భాగంగా



## చలాన్ల వసూలుపై హైకోర్టు

# కీలక సూచనలు..



తెలంగాణ హైకోర్టు వాహనాల పెండింగ్ చలాన్?లపై కీలక ఆదేశాలు జారీ చేసింది. ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను బలవంతం చేయకూడదని కోర్టు స్పష్టంగా చెప్పింది. వాహనాలను లాక్ చేయడం లేదా సీజ్ చేయడం వంటి చర్యలు చట్టపరంగా సరిగ్గా లేవని హైకోర్టు (ఎఱఅస్త్రప్త ఱశీబతీ) సూచించింది. వాహనదారులు స్వచ్ఛందంగా చలాన్ చెల్లిస్తేనే వసూలు చేయవచ్చని కోర్టు తెలిపింది.

వాహనదారుల కోసం న్యాయం

వాహనదారులు చెల్లించడానికి ఇష్టపడకపోతే, హైకోర్టు నోటీసులు జారీ చేయమని సూచించింది. ట్రాఫిక్ పోలీసులు బలవంతం చేయడం నిషేధమని కోర్టు స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు వాహనదారుల హక్కులను కాపాడటానికి ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. పెండింగ్ చలాన్?ల విషయంలో పోలీసులు

# తెలంగాణతో కలిసి పనిచేస్తాం

దిద్దేందుకు ప్రత్యేకంగా ఏఐ సిటీని నిర్మిస్తున్నామని తెలిపారు. తెలంగాణ లైఫ్? సైన్సెస్? డైరెక్టర్? శక్తి నాగప్పన్? మాట్లాడుతూ.. హైదరాబాద్?లో ఇప్పటికే మెడ్?ట్రానిక్?, ఒలంపస్?, జీఈ వంటి అగ్రశ్రేణి సంస్థల ఎంబెడెడ్? ఇంజినీరింగ్?, ఆర్?అండ్?డీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. కాగా, ఆరోగ్య రంగంలో తెలంగాణ చేపడుతున్న ఏఐ ఆధారిత మార్పు అత్యంత ప్రశంసనీయమని రాయల్? ఫిలిప్స్? వైస్? ప్రెసిడెంట్? జాన్? విల్లెమ్? స్కీజ్?గ్రాండ్? అన్నారు. తమ నెదర్లాండ్స్? ప్రధాన కార్యాలయాన్ని తెలంగాణ రైజింగ్? ప్రతినిధి బృందం సందర్శించాలని ఆహ్వానించారు.

రేవంత్?తో గూగుల్? ఏపీఏసీ ప్రెసిడెంట్? భేటీ..

ప్రపంచ టెక్? దిగ్గజం గూగుల్? సంస్థ వివిధ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చింది. వ్యవసాయం, వాతావరణ మార్పులు, పట్టణ కాలుష్య సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం అవుతామని తెలిపింది. ట్రాఫిక్? నియంత్రణ, సైబర్? సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్ట్?పలలో భాగస్వామ్యమయ్యేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ మేరకు గూగుల్? ఏషియా పసిఫిక్? ఏరియా(ఏపీఏసీ) ప్రెసిడెంట్? సంజయ్? గుప్తా.. సీఎం రేవంత్?రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న క్యూర్?, ప్యూర్?, రేర్? అభివృద్ధి నమూనాను సీఎం వివరించారు. కోర్? హైదరాబాద్? సిటీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను వెల్లడించారు. ట్రాఫిక్? కంట్రోల్?, సైబర్? సెక్యూరిటీ, స్టార్టప్? ఇన్నోవేషన్? రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలను ప్రస్తావించారు. తొలి గూగుల్? స్టార్టప్స్? హబ్?ను హైదరాబాద్?లో ఏర్పాటు చేసినందుకు గూగుల్? బృందానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

జీసీసీ ఏర్పాటుపై యూనిలీవర్? పరిశీలన

ప్రపంచవ్యాప్తంగా వస్తు వినియోగ రంగంలో అగ్రగామిగా ఉన్న యూనిలీవర్? సంస్థ.. హైదరాబాద్?లో గ్లోబల్? కేపబిలిటీ సెంటర్?(జీసీసీ)ను ఏర్పాటు చేసే అవకాశాలపై ఆసక్తి కనబరిచింది. యూనిలీవర్? చీఫ్? సప్లై చైన్? అండ్? ఆపరేషన్స్? ఆఫీసర్? విల్లెమ్? ఉయిజెన్తో మంగళవారం దావోచవతీతీచ?సలో సీఎం రేవంత్?రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్?రెడ్డి మాట్లాడుతూ.. గ్లోబల్? కేపబిలిటీ సెంటర్లకు కేంద్రంగా హైదరాబాద్? మారుతోందన్నారు. దీంతో హైదరాబాద్?లో జీసీసీ ఏర్పాటు అవకాశాలను తమ సంస్థ సానుకూలంగా పరిశీలిస్తుందని విల్లెమ్? ఉయిజెన్తో తెలిపారు. కాగా, హైదరాబాద్?లో ఇప్పటికే మెక్?డొనాల్డ్స్?, హైనెకెన్?, కాస్టకో వంటి ప్రముఖ ఎఫ్?ఎంసీజీ(వేగంగా విక్రయమయ్యే వినియోగ వస్తువులు) సంస్థల జీసీసీలు విజయవంతంగా పని చేస్తున్నాయని మంత్రి శ్రీధర్?బాబు చెప్పారు. రాష్ట్రంలోని పారిశ్రామిక పార్కుల్లో ఎఫ్?ఎంసీజీ రంగ పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని యూనిలీవర్?ను ఆహ్వానించారు. వాతావరణ పరిరక్షణ, నీటి వినియోగంలో సానుకూలత, ప్లాస్టిక్? వినియోగ తగ్గింపు వంటి యూనిలీవర్? లక్ష్యాలను, తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న పునరుత్పాదక శక్తి, నీటి సంరక్షణ, సర్క్యులర్? ఎకానమీ కార్యక్రమాలతో అనుసంధానం చేసే అంశాలపై కూడా చర్చలు జరిగాయి.

ఫ్యూచర్? సిటీ అభివృద్ధికి కలిసి పని చేస్తాం

భారత్? ఫ్యూచర్? సిటీని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణతో కలిసి పని చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్?తౌక్? అల్? మారి తెలిపారు. ఆయన సీఎం రేవంత్?రెడ్డితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. కాగా, సుమారు 30 వేల ఎకరాల్లో విస్తరించే ఫ్యూచర్? సిటీలో ఏఐ, విద్య, ఆరోగ్యం, పరిశ్రమలు, నివాసం, వినోద రంగాలకు ప్రత్యేక జోన్లను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్?రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే మారుబేని, సెమ్? కార్ప్? వంటి అంతర్జాతీయ సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయని, ఇటీవలే రిలయన్స్? గ్రూప్? వంతారాతో ఫ్యూచర్? సిటీలో కొత్త జూ ఏర్పాటు కోసం అవగాహన ఒప్పందం కుదిరిందని సీఎం వివరించారు. కాగా, యూఏఈ ఫుడ్? క్లస్టర్?తో తెలంగాణ కలిసి పనిచేసి గ్రామీణ, వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఆకాంక్షను అబ్దుల్లా బిన్? తౌక్? అల్? మార్రి వ్యక్తం చేశారు.

స్కిల్? వర్సిటీతో భాగస్వామ్యానికి సౌదీ సంస్థ ఆసక్తి..

సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థ 'ఎక్స్?పర్టయిజ్?'.. రాష్ట్రంలోని స్కిల్? యూనివర్సిటీతో భాగస్వామ్యమయ్యేందుకు ఆసక్తి చూపింది. సంస్థ ప్రెసిడెంట్?, సీఈవో మొహమ్మద్? ఆసిఫ్?.. రేవంత్?రెడ్డి బృందంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థకు, ఉద్యోగ అవకాశాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాలనే లక్ష్యంతోనే యంగ్? ఇండియా స్కిల్స్? యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. మంత్రి శ్రీధర్?బాబు మాట్లాడుతూ.. 2047 విజన్?కు అనుగుణంగా తెలంగాణను భవిష్యత్తు ప్రతిభా కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రాథమిక విద్య, ఆధునిక నైపుణ్యాలు, శిక్షణ, మెంటార్?షిప్? ద్వారా 3 ట్రిలియన్? డాలర్ల ఆర్థిక లక్ష్యాన్ని సాధించడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. భారతదేశంలో పూర్తిగా పరిశ్రమల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తొలి విశ్వవిద్యాలయం స్కిల్? యూనివర్సిటీయేనన్నారు. ఎక్స్?పర్టయిజ్? సంస్థ సీఈవో ఆసిఫ్? మాట్లాడుతూ.. ఏటా సుమారు 5వేల మంది నైపుణ్యం కలిగిన సిబ్బందిని నియమించుకునే అవసరం తమకు ఉందన్నారు. ఆ అవసరాలను తీర్చేందుకు యంగ్? ఇండియా స్కిల్స్? యూనివర్సిటీతో భాగస్వామ్యం చేసుకోవాలని యోచిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన అన్ని విభాగాల్లో శిక్షణను యూనివర్సిటీతో కలిసి ప్రారంభించాలని అనుకుంటున్నామని చెప్పారు.

ఏఐతో మెరుగైన పౌర సేవలు: సీఎం రేవంత్?

కృత్రిమ మేధ(ఏఐ)ను ఉపయోగించి తెలంగాణ రాష్ట్రంలో పౌర సేవలను మరింత మెరుగ్గా, సమర్థంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి అన్నారు. ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్లూఈఎఫ్?) ఆధ్వర్యంలో మంగళవారం దావోచవతీతీచ?సలో 'ఇంటెలిజెంట్? ఇన్?ఫ్రాస్ట్రక్చర్? ఫర్? బిల్డింగ్? కాంపిటీటివ్?నెస్?' అనే అంశంపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో సీఎం ప్రసంగించారు. రైతు భరోసా వంటి సబ్సిడీల ట్రాకింగ్? మొదలుకుని ఆస్తిపన్ను వసూలు, మహిళలకు అందించే సంక్షేమ పథకాల అమలు, పట్టణ మునిసిపల్? సమస్యల పరిష్కారం వరకు.. అనేక రంగాల్లో ఏఐ ఆధారిత పరిష్కారాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. వ్యవస్థలోని మేధస్సే ఒకవైపు సమస్యగా, మరోవైపు పరిష్కారంగా మారుతోందని అభిప్రాయపడ్డారు. ఏఐని సరైన దిశలో వినియోగిస్తే.. పాలన మరింత సమర్థంగా మారుతుందన్నారు. 'తెలంగాణ రైజింగ్? 2047' విజన్?ను ముఖ్యమంత్రి వివరిస్తూ.. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్? డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ప్రస్తుతం హైదరాబాద్? గ్లోబల్? కేపబిలిటీ సెంటర్లకు కేంద్రంగా మారిందని, అన్ని రంగాలకు చెందిన అగ్రశ్రేణి కంపెనీలు తెలంగాణలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ సదస్సులో స్మార్ట్? ఫ్యాక్టరీలు, స్థిరమైన ఇంధన వ్యవస్థలు, ఏఐ ఆధారిత సేవలు, స్మార్ట్? సిటీల నిర్మాణంపై ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న ఉత్తమ విధానాలపై చర్చించారు. సమావేశంలో ఈజిప్ట్? మంత్రి హస్సన్? ఎల్ఖతీబ్?, ఎమరాల్డ్? ఏఐ సీఈవో వరుణ్? శివరాం, ప్రపంచ మేధో సంపత్తి సంస్థ(డబ్ల్యూఐపీవో) డైరెక్టర్? జనరల్? డారెన్? టాంగ్?, జర్మనీ డిజిటల్? శాఖ మంత్రి కార్?స్టెన్? వైల్డ్? బెర్గర్?, నోకియా సీఈవో జస్టిన్? హోటార్డ్?, హిటాచి సీఈవో తోషియాకి టోకునాగా సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం రేవంత్?రెడ్డి బృందం ముందుగా స్విట్జర్లాండ్?లోని జ్యూరిచ్? నగరానికి చేరుకుంది. వారికి విమానాశ్రయంలో భారత రాయబారి మృదుల్?కుమార్?, తెలంగాణకు చెందిన ప్రవాసులు ఘనస్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్?బాబు అంతకుముందే దావోచవతీతీచ?సకు చేరుకున్నారు. సీఎంతో జరిగిన వివిధ సంస్థల ప్రతినిధుల సమావేశంలో ఈ మంత్రులిద్దరూ పాల్గొన్నారు.

తెలంగాణ రైజింగ్?లో భాగస్వాములు కండి: శ్రీధర్?బాబు

సులభతర వాణిజ్యం (ఈజ్? ఆఫ్? డూయింగ్? బిజినటచవతీతీచ?స)లో ఇతర రాష్ట్రాలకు రోల్? మోడల్?గా నిలిచిన తెలంగాణలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ రైజింగ్?లో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్?బాబు కోరారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణతో కలిసి పని చ్సేసందుకు, రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ముందుకు రావాలని వారిని ఆహ్వానించారు. మంగళవారం డబ్ల్యూఈఎఫ్? వార్షిక సదస్సులో భాగంగా దావోచవతీతీచ?సలో ఏర్పాటు చేసిన ఇండియా పెవిలియన్? ప్రారంభోత్సవంలో తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్? బాబు మాట్లాడుతూ 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని.. అందుకనుగుణంగా దార్శనికతతో కూడిన, ప్రణాళికా బద్ధమైన అడుగులు వేస్తున్నామని తెలిపారు. తెలంగాణ బ్రాండ్? మరింత విశ్వవ్యాప్తమయ్యేలా లైఫ్? సైన్సెస్? పాలసీ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్? హబ్?(టీఏఐహెచ్?)ను దావోస్? వేదికగా లాంఛనంగా ఆవిష్కరిస్తామన్నారు.

మెట్రో రెండో దశకు మార్గం సుగమం చేయండి

కేంద్రమంత్రి కిషన్?రెడ్డికి సీఎం రేవంత్? లేఖ

హైదరాబాద్? మెట్రో రైలు రెండో దశ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం త్వరిత గతిన ఆమోదం తెలిపేలా చూడాలని కేంద్ర మంత్రి కిషన్?రెడ్డిని సీఎం రేవంత్?రెడ్డి కోరారు. ఈ ప్రాజెక్టు విషయంలో నెలకొన్న ప్రతిష్ఠంభనను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు కిషన్?రెడ్డికి ఒక లేఖ రాశారు. మెట్రో ఫేజ్?-2కు కేంద్రం ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకరించిందని, ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు కేంద్రం ప్రతిపాదించిన సంయుక్త కమిటీలోకి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారులను నామినేట్? చేశామని, అడిగిన వివరాలన్నీ అందజేశామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా చాలాకాలం నుంచి పెండింగ్?లో ఉన్న ఫేజ్?-2 మెట్రో రైలు ప్రాజెక్టును వీలైనంత త్వరగా ఆమోదింపచేయాని కోరారు.

## 700 కోట్ల ఐడీపీఎల్ భూములు

# అన్యాక్రాంతం

వల్లే ఆక్రమణలు జరిగాయని టీజీఐఐసీ జెడ్?ఎం ఫిర్యాదులో పేర్కొన్నారు. విలువైన భూముల ఆక్రమణలను అడ్డుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. రెవెన్యూ రికార్డులను మార్చడం, పంచనామా సరిగా చేయకపోవడంతోపాటు ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. 1960లో ఐడీపీఎల్? పరిశ్రమ కోసం 891.38 ఎకరాలు కేటాయించగా.. 2003లో పరిశ్రమ మూత పడింది. 2008లో ఈ భూములను టీజీఐఐసీకి కేటాయిస్తూ ఉత్తర్వులిచ్చారు. 2003లో ఐడీపీఎల్? మూసివేసిన తర్వాత 160 ఎకరాల భూమిని ఎన్?ఐపీఈఆర్?కు బదలాయించారు. గతంలో ఐడీపీఎల్? భూముల ఆక్రమణలకు సంబంధించి సంస్థ ఉద్యోగులు ఎన్ని ఫిర్యాదులు చేసినా స్పందించని పోలీసులు.. ఇప్పుడూ అదే ధోరణితో వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నెల 17న టీజీఐఐసీ జోనల్? మేనేజరు ఫిర్యాదు చేయగా.. ఇప్పటికీ ఎఫ్?ఐఆర్? నమోదు చేయలేదని అధికారుల సమాచారం. ఒక ప్రభుత్వ సంస్థ ఫిర్యాదు చేసినా పోలీసులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అంశం చర్చనీయాంశమైంది. రియల్? ఎస్టేట్? వ్యాపారులు, స్థానిక నేతల ఒత్తిడి వల్లే పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఐడీపీఎల్?, ఎన్?ఐపీఈఆర్?, రెవెన్యూ, సర్వే అధికారులే సూత్రధారులంటూ టీజీఐఐసీ ఫిర్యాదు చేసి ఐదు రోజులు దాటినా ఎఫ్?ఐఆర్? నమోదు కాలేదు. 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైన మరుసటి రోజే సీఎం కార్యాలయ అధికారుల ఆదేశాల మేరకు మేడ్చల్? మల్కాజిగిరి కలెక్టర్?.. పరిశ్రమ భూములను 22ఏ జాబితాలో పెట్టారు. ఆక్రమణదారులు, వారికి సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలకు ఆదేశించారు.

విజిలెన్స్? విచారణ.. హైలెవల్? సర్వే కమిటీ

ఐడీపీఎల్? భూముల ఆక్రమణలపై గత ఏడాది డిసెంబరు 11న 'రూ.4000 కోట్ల ఐడీపీఎల్? భూములు కృష్ణార్పణం' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన ప్రభుత్వం విజిలెన్స్? విచారణకు ఆదేశించింది. వారిచ్చిన ప్రాథమిక నివేదిక అనంతరం.. దీనిపై లోతుగా విచారణ చేసేందుకు హైలెవల్? సర్వే కమిటీని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఈ కమిటీ విచారణ జరుపుతోంది. సర్వే నంబర్ల వారీగా పరిశ్రమకు కేటాయించిన భూమి ఎంత? ఏయే సర్వే నంబర్లలో ఎన్ని ఎకరాలు ఆక్రమణకు గురైంది? అనే వివరాలపై సర్కారుకు సమగ్ర నివేదిక ఇవ్వనుంది.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 20**

పాల్వంచ కేఎలచవతీతీచర్ ఇంజనీరింగ్ కళాశాలలో పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏరైవ్- ఏలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎస్పీ రోహిత్ రాజు హాజరయ్యారు.

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే ఏరైవ్- ఏలైవ్-2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఏరైవ్- ఏలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు పాల్వంచలోని కేఎలచవతీతీచర్ ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు.పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా కొన్ని వీడియోలు,ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రతా నియమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్?ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు. అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు. అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు.చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు బారిన పడుతున్నారని తెలిపారు. ఓటీపి, హనీ ట్రాప్, ఆన్ లైన్ ట్రేడింగ్, సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

**గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, జిల్లా రవాణాధికారి భూషితా రెడ్డి, మోటారు వాహనాల అధికారి వెంకట రమణ, కళాశాల చైర్మన్ నాగమణి, డైరెక్టర్ సిద్దార్థ్ రెడ్డి, పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై సుమన్ సిబ్బంది పాల్గొన్నారు.




## నేడో, రేపో మునిసిపల్ ఎన్నికల నోటిఫికేషన్

పెట్టి అభ్యర్థిస్తున్నానన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్? అభ్యర్థులను మెజార్టీతో గెలిపిస్తే సీఎం రేవంత్?రెడ్డి సహకారంతో మునిసిపాలిటీల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ప్రగతిపథంలో నిలుపుతామని తెలిపారు. బీఆర్?ఎస్? అభ్యర్థులను మునిసిపల్? ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బంగారు తెలంగాణలో బాగుపడింది కేసీఆర్? కుటుంబమేనని, ప్రజలు బాగుపడింది లేదన్నారు. కాగా, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ధర్మకర్తల మండలిని నియమించేందుకు సీఎంరేవంత్?రెడ్డి సుముఖంగా ఉన్నారని మంత్రి తెలిపారు.

## హైదరాబాద్ సమీపంలో పెద్దపులి సంచారం

హైదరాబాద్?/అశ్వారావుపేట రూరల్?/తుర్కపల్లి, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్? సమీపంలో పెద్దపులి సంచరిస్తున్నట్లుగా నిర్ధారణ జరగడం ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్ర రాజధానికి 60 కి.మీ దూరంలో యాదాద్రి జిల్లా దత్తాయిపల్లి అటవీ ప్రాంతంలో రెండ్రోజుల క్రితం పెద్దపులి అడుగుజాడలు కనిపించడంతో అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. పులి ఇంకా అక్కడే సంచరిస్తున్నట్లుగా కొత్తగా పాదముద్రలు కనుగొనడం ద్వారా నిర్ధారించారు. హైదరాబాద్?కు ఇంత సమీపంలో పెద్దపులి జాడలు కనిపించడం 50 ఏళ్లలో ఇదే తొలిసారి అని అధికారులు చెప్పారు. పెద్దపులి అడుగుజాడలు గుర్తించిన ప్రాంతానికి యాదాద్రి క్షేత్రం ఐదు కిలోమీటర్ల దూరంలోనే ఉండటం గమనార్హం. కాగా ఈ పులి మహారాష్ట్ర తాడోబా టైగర్? రిజర్వు నుంచి దారి తప్పి వచ్చి ఉండొచ్చునని.. ఆసిఫాబాద్?, మంచిర్యాల, నిర్మల్?, జగిత్యాల, సిరిసిల్ల, కామారెడ్డి, సిద్దిపేట, కరీంనగర్?, పెద్దపల్లి, నర్సాపూర్? మీదుగా యాదాద్రి జిల్లాలోకి ప్రవేశించినట్లుగా భావిస్తున్నారు. పులి కదలికలు గుర్తించేందుకు ప్రత్యేకంగా కెమెరాలు, బంధించేందుకు ట్రాప్? బోనులు ఏర్పాటు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ క్రమంలోనే మంగళవారం దత్తాయపల్లి బ్లాక్?లోనే పెద్దపులి పాదముద్రలను గుర్తించారు. దత్తాయిపల్లి సహా సమీపంలోని గందమల్ల, కోనాపూర్?, వీరారెడ్డిపల్లి, ఇబ్రహీంపూర్?, వెంకటాపూర్?, శ్రీనివాసపూర్? ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

కొత్తగూడెం జిల్లాలో పులి దాడిలో 2 ఆవుల మృతి

కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట కావడిగుండ్ల అటవీ ప్రాంతంలో పులి సంచారం కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన సోడెం నాగేశ్వరరావు అనే రైతుకు చెందిన రెండు ఆవులపై పులి దాడి చేసి చంపేసింది. ఈ పులి ఏపీలోని పాపికొండల ప్రాంతంలో ఉన్న నేషనల్? పార్క్? నుంచి రాష్ట్రంలోకి ప్రవేశించినట్లుగా అదికారులు చెబుతున్నారు.

## అవసరమైతే హరీశ్ రావును మళ్లీ విచారిస్తాం

తెలిపారు. హరీశ్ రావుకు సుప్రీంకోర్టులో ఎటువంటి 'స్టే' రాలేదని, చట్టపరమైన ప్రక్రియలో భాగంగానే ఆయన విచారణకు హాజరయ్యారని స్పష్టం చేశారు. ఒకవేళ కేసు దర్యాప్తులో మరిన్ని ఆధారాలు లభించినా లేదా స్పష్టత అవసరమైనా ఆయనను మళ్లీ విచారణకు పిలిచే అవకాశం ఉందని సీపీ స్పష్టమైన సంకేతాలిచ్చారు.

విచారణ మధ్యలోనే హరీశ్ రావు బయటకు వెళ్లడంపై వస్తున్న ఊహాగానాలకు సజ్జనార్ తెరదించారు. తన కుమారుడు ఉన్నత చదువుల నిమిత్తం అమెరికా వెళ్తున్నారని, ఆ క్రమంలో కుటుంబ పరమైన పనులు ఉన్నాయని హరీశ్ రావు అధికారులను కోరినట్లు సజ్జనార్ వెల్లడించారు. ఈ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సిట్ అధికారులు, విచారణ ముగిసిన తర్వాత ఆయనను ముందుగానే పంపేందుకు అనుమతి ఇచ్చారని తెలిపారు. అయితే, ఈ కేసులో ఆయనకు కొన్ని కీలక సూచనలు చేసినట్లు సీపీ పేర్కొన్నారు.ఈ కేసు అత్యంత సున్నితమైనది కావడంతో దర్యాప్తుపై ఎటువంటి ప్రభావం పడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. విచారణ సందర్భంగా హరీశ్ రావుకు సిట్ అధికారులు ఒక ముఖ్యమైన హెచ్చరిక చేశారు. ఈ కేసుతో సంబంధం ఉన్న సాక్షులను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభావితం చేయకూడదని, అలాగే దర్యాప్తుకు సంబంధించిన వివరాలను గోప్యంగా ఉంచాలని సూచించారు. ఈ కేసులో మరింత లోతైన ఆధారాలు సేకరిస్తున్నామని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని సజ్జనార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

### చలాన్ల వసూలుపై హైకోర్టు కీలక సూచనలు..

చట్టం ప్రకారం వ్యవహరించాలని కోర్టు అగ్రహించింది.టాఫిక్ విధానాలు మరియు భవిష్యత్తు మార్గదర్శకాలుఈ నిర్ణయం ట్రాఫిక్ అధికారులు విధానాన్ని సవరిస్తుంది. వాహనదారులు చలాన్ చెల్లించడానికి ఒప్పుకుంటే, తక్షణమే వసూలు చేయవచ్చును. లేకుంటే, నోటీసులు ఇచ్చి చట్టపరంగా సమస్య పరిష్కరించాలి. ఈ మార్గదర్శకాలు రాష్ట్రంలో ట్రాఫిక్ వర్గాలను నియంత్రించడంలో సహాయపడతాయి. హైకోర్టు ఆదేశాల ప్రకారం వాహనదారులు భయపడకుండా చలాన్ చెల్లించగలరు.

## కార్పొరేట్ శక్తులపై కలిసి పోరాడుదాం

ఖమ్మంలో మంగళవారం నిర్వహించిన జాతీయస్థాయి సెమినార్?కు భట్టివిక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి నష్టం కలిగించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి ఐక్యపోరాటాల ద్వారా అడ్డుకట్ట వేద్దామని, దేశంలో మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా వామపక్షాలు ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో కమ్యూనిస్టుల పాత్ర ప్రముఖమైందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ ముఖ్యనేతలు ఖమ్మంలో ఒకే వేదికపై కలవడం, ఈ సెమినార్? నిర్వహించడం హర్షణీయమన్నారు. వందేళ్ల సీపీఐ చరిత్ర ఎన్నో త్యాగాలు, ఆటుపోట్లు ఎదుర్కొందని నాటి బ్రిటిష్? పోరాటంతో పాటు నిజాం వ్యతిరేక పోరాటం తెలంగాణ సాయుధ పోరాటం దున్నేవాడిదే భూమి అని భూస్వాములకు వ్యతిరేకంగా భూపోరాటం పేదల హక్కుల కోసం పోరాటాలతో పాటు గ్రంథాలయ ఉద్యమం, ఇలా ఎన్నో ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. వామపక్షాల సాయంతో కాంగ్రెస్? ప్రభుత్వం ఈ దేశంలో, రాష్ట్రంలో పలుసార్లు అధికారంలోకి రాగలిగాయని, ఇవాళ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్?, వామపక్ష పార్టీలతో పాటు లౌకిక పార్టీలపైనా ఉందని లేని పక్షంలో సామాన్యుల హక్కులు పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.

### రాహుల్ దుబాయి పర్యటనకు ఏర్పాట్లు

కాంగ్రెస్? అగ్రనేత రాహుల్? గాంధీ దుబాయి పర్యటనకు ఏర్పాట్లు ఊపందుకోనున్నాయి. వచ్చే నెలలో మూడు రోజుల పాటు ఆయన దుబాయిలో పర్యటించనున్నారు. అనుమతి లభించిన పక్షంలో పెద్దసంఖ్యలో కార్మికులతో సమావేశం కావడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని తెలుస్తోంది. మొదట వచ్చే నెల 13, 14, 15 తేదీల్లో రాహుల్? పర్యటిస్తారని భావించారు. దీని ప్రకారం 13న వచ్చి మరుసటి రోజు 14న (శనివారం) సభ నిర్వహించాలని అనుకున్నారు. అయితే 14న ఉన్నత, మధ్యతరగతి ఉద్యోగులకు మినహా కార్మికులు, సగటు ఉద్యోగులకు సెలవు లేనందున వారికి అనుకూలంగా 15న (వారాంతపు సెలవు దినమైన ఆదివారం) సభ నిర్వహించడానికి ప్రతిపాదించారు. దీంతో రాహుల్? 14న వచ్చి 16న తిరిగి వెళతారని పార్టీ నాయకులు చెప్పారు. ఇప్పటి వరకు నిర్ణయించిన ప్రకారం ఒక రోజు ఆబుధాబీకి వెళ్లి అధికార ప్రముఖులను కలుస్తారని, రెండు రోజులు దుబాయిలో ఉంటారని సమాచారం. ఇదిలా ఉండగా, ప్రస్తుతం అరబ్బు దేశాల్లోని పరిస్థితుల దృష్ట్యా రాహుల్? బహిరంగ సభకు అనుమతి దొరుకుతుందా లేదా అనే అనుమానాలున్నాయి.

# ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**ప్రతి మస్జిద్, ఈద్గాల వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ**

**రంజాన్ మాసం ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-20 అక్షరం న్యూస్;**

ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్ల పై ఆర్డిఓ బి.గంగయ్య, సురేశ్ లతో కలిసి, కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మండలాల్లో , గ్రామీణ ప్రాంతాల్లోనూ మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారుహోటళ్లు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రిస్తాన్లో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మస్జిద్ సమీపంలో ఎక్కడైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పట్టిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.అనంతరం తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలల, కళాశాలలో 2026-2027 ప్రవేశాల పోస్టర్ ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్, తహసిల్దార్ రాజ్ కుమార్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ సన ఫక్రుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

**- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని**

**-మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 20 అక్షరం న్యూస్;**

పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూలి మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో 3 మున్సిపాలిటీలు, 1 మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి- పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అవసరమైన మేర పోలింగ్ బ్యాలెట్ బాక్సులు, అవసరమైన పోలింగ్ సిబ్బంది సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, ఇతర సిబ్బంది సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 4 పట్టణాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లో గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే హరీశ్‌రావుపై నోటీసులు

**రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటెన్షన్ డైవర్షన్ రాజకీయాలు చేస్తోంది**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 20 అక్షరం న్యూస్;**

బొగ్గు కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే మాజీ మంత్రి హరీశ్?రావుపై ఫోన్ ట్యాపింగ్ అంశంలో నోటీసులు జారీ చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలోనే మంత్రులు అనేక కుంభకోణాలకు పాల్పడ్డారని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డికి సంబంధించిన రూ.1600 కోట్ల విలువైన బొగ్గు గనుల కాంట్రాక్ట్ కుంభకోణం బయటపడటంతో సీఎం వణికిపోయి, సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చిన హరీశ్?రావుపై కావాలనే నోటీసులు ఇప్పిస్తున్నారని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ఇది పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యగా అభివర్ణించారు.

కాంగ్రెస్ మంత్రుల అవినీతి బయటపడితే వారిపై కేసులు పెట్టాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్ష బీఆరచవతీతీచస్ నేతలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని విమర్శించారు. రేవంత్ రెడ్డికి అవినీతి ఆరోపణలు కొత్త కాదని, బీఆరచవతీతీచస్ ప్రభుత్వ హయాంలో సివిల్ సప్లయ్ శాఖలో జరిగిన అవకతవకలు, సమ్మక్క-సారలమ్మ టెండర్లలో మంత్రుల మధ్య జరిగిన వివాదాలు, పారిశ్రామిక భూములను తన బంధువులకు కేటాయించిన అంశాలు ఇందుకు నిదర్శనమన్నారు.

హ్యామ్ రోడ్ల పేరుతో మరో కుంభకోణం జరగబోతుందని, బొగ్గు గనుల కాంట్రాక్ట్ విషయంలోనే ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య విభేదాలు తలెత్తాయని తెలిపారు. ఈ విషయాలను ప్రశ్నించిన వారిని కాళేశ్వరం, ఫార్ములా ఈ కార్ రేస్, విద్యుత్ కేసుల పేరుతో విచారణలకు పిలిచి వేధిస్తున్నారని ఆరోపించారు.

ప్రజల దృష్టిని మళ్లించేందుకు హరీశ్?రావుపై ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని తెరపైకి తెచ్చి 'అటెన్షన్ డైవర్షన్' రాజకీయాలు చేస్తున్నారని కొప్పుల ఈశ్వర్ అన్నారు. అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసిన కేసును మళ్లీ లేవనెత్తడం కోర్టు ధిక్కారానికి సమానమని పేర్కొన్నారు.

బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంలో చిక్కుకున్న తన బావమరిది సుజన్ రెడ్డిని కాపాడుకోవడానికే ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఇంత దిగజారుడు రాజకీయాలకు రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు తాము భయపడబోమని, న్యాయస్థానాలపై పూర్తి విశ్వాసం ఉందని స్పష్టం చేశారు.

ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని, రాష్ట్రంలో జరుగుతున్న కుంభకోణాలను బయటపెడుతూనే ఉంటామని కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ కుంభకోణాలపై సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ శిలాఫలకం ధ్వంసం

**శిలాఫలకం కూల్చివేత కుట్రపూరితమే**

**నిందితులపై నాన్-బైలబుల్ కేసులు పెట్టాలి, బొంకురి కైలాసం**

**పెద్దపల్లి టౌన్ జనవరి 20 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని 24, 25 వార్డుల పరిధిలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై స్థానిక ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.గతంలో ఈ భవన నిర్మాణానికి 19 లక్షల రూపాయల నిధులు మంజూరై ఉండగా, ఈ మధ్య కాలంలో కొందరు కావాలనే కుట్రపూరితంగా శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని సామాజిక కార్యకర్త బొంకురి కైలాసం మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్రోహ చర్యకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ అనేది ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని,ఇది అందరికీ అనుసంధానమైనదని, సమాజం మొత్తానికి ఉపయోగపడే ఇలాంటి ఆస్తులపై దాడులు చేయడం అమానుషమని అన్నారు.పోలీసులు వెంటనే సమగ్ర విచారణ జరిపి, చట్టం ఎవరికీ చుట్టం కాదని నిరూపించేలా నిందితులపై నాన్-బైలబుల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు మరొకసారి పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఎస్సీ కాలనీ వాసులు బొంకురి రమేష్, మాచర్ల రమేష్, అంతర్గం శ్రీనివాస్, మాచర్ల నర్సయ్య, కుక్క సుధాకర్, బొంకురి శ్రీధర్, మాచర్ల పోచాలు, తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.



## మహాలక్ష్మి' హామీ ఏమయ్యింది

**వెంటనే అమలు చేయాలి**



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-20(అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయం లో మహిలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికి ప్రతి నెలా రూ. 2500రూపాయల ఆర్థిక సాయం అందచేస్తామని. అధికారం లోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న అమలు చేయక పోవడం శోచనీయం అని భారతీయ జనతా పార్టీ నాయకులు. బాధ నరేష్. ఏద్దేవా చేశారు. చిత్తశుద్ధి ఉంటే ఆరు గ్యారంటీ లలో భాగంగా వెంటనే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించాలని, ముందుగా దాని మార్గదర్శకాలను జారీ చేయాలని డిమాండ్? చేశారు. లేని పక్షం లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటం చేయడానికి ముందు ఉంటామని హెచ్చరించారు

## కేంద్ర బలగాలలో ఉద్యోగం సాధించిన యువతకు అభినందనలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి , ప్రతినిధి జనవరి 20 అక్షరం న్యూస్;**

కేంద్ర బలగాలలో ఉద్యోగం సాధించిన యువతకు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కేంద్ర బలగాలలో ఉద్యోగాలు సాధించిన యువకులకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపెల్లి జిల్లాలో తెలంగాణ స్టేట్ పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై పరీక్షల కోసం నిర్వహించిన 3 నెలల ఉచిత శిక్షణ కోర్సులో పాల్గొన్న దాసం శ్యామ్, బి. ప్రశాంత్ లకు సి.ఐ.ఎస్.ఎఫ్ లో , రావవవేని స్వప్న కు బి.ఎస్.ఎఫ్ కేంద్ర బలగాలలో కానిస్టేబుల్ గా ఉద్యోగులు రావడం జరిగిందని, భవిష్యత్తులో వీరు మరింత కష్టపడి జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## జనవరి 23న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్**

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 20 అక్షరం న్యూస్;**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు జనవరి 23 శుక్రవారం రోజున రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో మొత్తం 67 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, సేల్స్ ఎగ్జిక్యూటివ్ 60, ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ 4, హెచచవతీతీచర్ 2, ఆఫీస్ బాయ్ 1 పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.సేల్సచవతీతీచగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఇంటర్మీడియట్, డిగ్రీ ,డిప్లమా, ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఉద్యోగాలకు అగ్రికల్చర్ బీఎస్సీ, హెచచవతీతీచర్ ఉద్యోగాలకు ఎంబీఏ ,ఆఫీస్ బాయ్ పోస్ట్ లకు పదవ తరగతి, విద్య అర్హతలు కలిగిన వారు అర్హులు ఆసక్తి ఉన్నవారు జనవరి 23న ఉదయం 11 గంటల కు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో =శీశీఎ చీశీ.233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జనవరి 27 లోపు ఆలస్య రుసుము తో పదవ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-20 అక్షరం న్యూస్;**

జనవరి 27 లోపు ఆలస్య రుసుము తో పదవ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2026 లో జరిగే పదవ తరగతి, ఓపెన్ పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, ఫెయిల్ అయిన అభ్యర్థుల కోసం పరీక్షా ఫీజ్ ఆలస్య రుసుము 1000 రూపాయలతో కలిపి చెల్లించేందుకు జనవరి 27 వరకు మాత్రమే అవకాశం ఉంటుందని అన్నారు .మార్చి 2026: హాలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు నమోదు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కావడానికి అర్హులని, అందువల్ల పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కావాలనుకునే ఫెయిల్ అయిన అభ్యర్థులు రెగ్యులర్ స్ట్రీమ్ అభ్యర్థులు చివరి అవకాశాన్ని ఉపయోగించుకొని నిబంధనలు ప్రకారం అవసరమైన రసమును చెల్లించి మార్చిలో జరిగే పరీక్షకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇద్దరికి చూపునిచ్చిన అయిత చంద్రయ్య కుటుంబం

**- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం**

**- అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన ఐత చంద్రయ్య(65) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. కుటుంబాన్ని విషాదంలో ముంచిన ఈ ఘటనలోనూ మానవత్వాన్ని చాటుతూ ఆయన కుటుంబ సభ్యులు ఆదర్శప్రాయ నిర్ణయం తీసుకున్నారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించేందుకు మృతుని నేత్రాలను దానం చేశారు. ఈ గొప్ప నిర్ణయానికి మృతుని భార్య దేవమ్మ, కుమారుడు--కోడలు వెంకటేశం--హేమ, కూతుర్లు--అల్లుళ్లు గోసిక రమణి--మల్లేష్, గోసిక సుజాత--సురేష్, మనుమండ్లు, మనమరాండ్లు కృతిక, లీస్, సిద్ధార్థ్, ప్రణీత్, అశ్విత్, క్షేత్ర ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుని కార్నియాలను సేకరించి హైదరాబాద్?కు తరలించారు. గ్రామంలో స్ఫూర్తిగా నిలిచిన ఈ కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వాసు, వెద్దీ కవిత, రఘురామ్?లతో పాటు రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి. మల్లికార్జున్ తదితరులు అభినందించారు. నేత్రదాత చంద్రయ్య కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, వారి నిర్ణయం సమాజానికి ఆదర్శమని కొనియాడారు.

# ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ఓపి సమయంలో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి**
**రోగులతో ఆసుపత్రి సిబ్బంది మెరుగ్గా ప్రవర్తించాలి**
**గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి-20 అక్షరం న్యూస్;**
ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించేలా మన పనితీరు ఉండాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో డ్యూటీ టైం లో డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని ఫీడ్ బ్యాక్ అందుతుందని, ప్రతి డిపార్ట్మెంట్ పరిధిలో వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కావడంతో పాటు డ్యూటీ టైం లో తప్పనిసరిగా డాక్టర్లు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సేవలు ఏ విభాగంలో తగ్గుతున్నాయో గమనించి రెగ్యులర్ గా రివ్యూ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు బాగా చూస్తారు అనే నమ్మకం సాధించాలని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది, వైద్యుల సెలవులను క్రమ పద్ధతులు వినియోగించుకోవాలని, అందరికి ఒకేసారి సెలవు మంజూరు చేయవద్దని అన్నారు.మన ఆసుపత్రిలో నర్సింగ్ , పారా మెడికల్, సెక్యూరిటీ సిబ్బంది రోగులు, రోగి సహాయకులతో వ్యవహరించే తీరు మర్యాదపూర్వకంగా ఉండాలని అన్నారు. మన సిబ్బంది ప్రవర్తన తీరు రెగ్యులర్ గా ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తో సమన్వయం చేసుకుంటూ ఆశా కార్యకర్తల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి సేవలు పెరిగేలా చూడాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో మందులో కొరత ఉండటానికి వీలు లేదని, వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం నుంచి వచ్చే మందుల స్టాక్ కాకుండా ఇంకా ఏవైనా మందులు అవసరం ఉంటే ప్రతిపాదనలు అందిస్తే కలెక్టరేట్ నుంచి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి వద్ద వైద్య పరీక్షలు అక్కడే నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు సమకూర్చుకోవాలని అన్నారు. జిజిహెచ్ సిబ్బంది హాజరు బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ గోదావరిఖని ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్,ఆరచవతీతీచంఓ కృప బాయ్,డాక్టర్ రాజు,డాక్టర్ అరుణ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రియాద్ లో జరిగే గ్లోబల్ లేబర్ మార్కెట్ కన్వెన్షన్‌లో భారత కార్మిక రంగంపై ప్రసంగించనున్న బాబర్ సలీం పాషా



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఈ నెల 26, 27 తేదీలలో సౌదీ అరేబియా రాజధాని రియాద్ లో జరుగనున్న గ్లోబల్ లేబర్ మార్కెట్ కన్వెన్షన్ (GLMC--2026) సదస్సులో భారతదేశ కార్మిక రంగ పరిస్థితులపై చర్చించనున్నట్లు ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ సెక్రటరీ బాబర్ సలీం పాషా తెలిపారు.
మంగళవారం సాయంత్రం జ్యోతి నగర్ టౌన్?షిప్?లోని ఐఎన్టీయూసీ అనుబంధ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ILO) ఆధ్వర్యంలో జరిగే ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు భారతదేశం నుంచి ఐఎన్టీయూసీ ప్రతినిధిగా హాజరవుతున్నానని వెల్లడించారు.ఈ అవకాశం తన 40 సంవత్సరాల కార్మిక రంగ సేవలో ఒక సువర్ణావకాశమని పేర్కొంటూ, దీనిని కల్పించిన ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ప్రపంచవ్యాప్తంగా 126 దేశాల నుంచి సుమారు 7000 మంది కార్మిక రంగ ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొననున్నారని తెలిపారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ, వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు, కార్మిక రంగ నిపుణులు, ట్రేడ్ యూనియన్ నాయకులు ఇందులో పాల్గొంటారని చెప్పారు. రెండు రోజుల పాటు మొత్తం 50 సదస్సులు నిర్వహించబడతాయని, వివిధ రంగాలకు చెందిన సుమారు 200 మంది నిపుణులు ప్రసంగిస్తారని వివరించారు.ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా కార్మిక రంగంలో వస్తున్న మార్పులు, అవసరమైన సంస్కరణలు, ట్రేడ్ యూనియన్ల పాత్ర, యజమాన్య బాధ్యతలు వంటి అంశాలపై లోతైన చర్చలు జరగనున్నాయని తెలిపారు.
భారతదేశంలో ప్రస్తుతం అమలవుతున్న నాలుగు లేబర్ కోడ్‌లు, వాటి ప్రభావం, ముఖ్యంగా కాంట్రాక్ట్ కార్మికులపై పడుతున్న ప్రతికూల ప్రభావాల గురించి తాను ఈ సదస్సులో ప్రసంగించనున్నట్లు చెప్పారు. ప్రైవేటీకరణకు అనుకూలంగా రూపొందిన ఈ లేబర్ కోడ్?ల వల్ల కార్మికుల సామాజిక భద్రత, హక్కులు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఎన్టిపిసి, పవర్ గ్రిడ్, ఎన్‌బీసీ వంటి సంస్థల ప్రాజెక్టుల్లో సభ్యుడిగా దేశవ్యాప్తంగా తిరిగి కార్మిక సమస్యలపై అనుభవం సంపాదించానని, సమాన పనికి సమాన వేతనం వంటి హక్కులపై నివేదిక సిద్ధం చేసినట్లు తెలిపారు.సామాజిక న్యాయం లేకపోతే ఎంత అభివృద్ధి జరిగినా దానికి అర్థం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వేతన జీవో వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై డాక్టర్ జి. సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక మంత్రి జి. వెంకట్ స్వామితో చర్చలు జరిపారని, త్వరలోనే జీవో విడుదల అవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.
సదస్సులో పాల్గొనే ప్రముఖ అంతర్జాతీయ ప్రతినిధులు
గ్లోబల్ లేబర్ మార్కెట్ కన్వెన్షన్?లో ప్రపంచవ్యాప్తంగా కార్మిక రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొననున్నారు. ముఖ్యంగా --
గిల్బర్ట్ ఎఫ్. హౌంగ్బో -- డైరెక్టర్ జనరల్, అంతర్జాతీయ కార్మిక సంస్థ
మమ్తా మూర్తి -- ఉపాధ్యక్షురాలు, వరల్డ్ బ్యాంక్ గ్రూప్
వేదాత్ ఇషిఖాన్ -- కార్మిక మరియు సామాజిక భద్రత మంత్రి, టర్కీ
నోమాఖోసాజనా మేత్ -- ఉపాధి మరియు కార్మిక శాఖ మంత్రి, దక్షిణాఫ్రికా
హాన్స్ లియో జావియర్ కాక్డాక్ -- వలస కార్మికుల విభాగం కార్యదర్శి, ఫిలిప్పీన్స్
మహమ్మద్ గెబ్రాన్ -- కార్మిక శాఖ మంత్రి, ఈజిప్ట్
జెరోమ్ కోసాండే -- ఉపనిర్దేశకుడు, స్విస్ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిత్వం
ప్రొఫెసర్ డా. రాబర్ట్ హోల్జ్?మన్ -- ప్రముఖ ఆర్థిక నిపుణుడు, ఆస్ట్రియా
వీరిలో అనేక మంది అంతర్జాతీయ స్థాయిలో కార్మిక హక్కులు, ఉపాధి విధానాలు, సామాజిక భద్రత అంశాలపై కీలక పాత్ర పోషిస్తున్న ప్రముఖులు కావడం విశేషం. సదస్సుకు సహకరిస్తున్న అంతర్జాతీయ సంస్థలుఈ గ్లోబల్ సదస్సుకు కింది అంతర్జాతీయ సంస్థలు జ్ఞాన భాగస్వాములుగా మరియు సహకార సంస్థలుగా వ్యవహరిస్తున్నాయి:
అంతర్జాతీయ కార్మిక సంస్థ (xూా)వరల్డ్ బ్యాంక్ గ్రూప్
ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (OECD)
ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం
ఐక్యరాజ్యసమితి టూరిజం సంస్థ
కింగ్స్ ట్రస్ట్ ఇంటర్నేషనల్
టకామోల్ హోల్డింగ్ సంస్థ
ఈ సంస్థల భాగస్వామ్యంతో సదస్సులో కార్మిక రంగంలో భవిష్యత్ మార్పులు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, కార్మిక హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై సమగ్ర చర్చలు జరగనున్నాయి.
ఈ విలేకరుల సమావేశంలో ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ కార్యదర్శి వేముల కృష్ణయ్య, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు భూమల్ల చందర్, ఆరెల్లి సత్యనారాయణ గౌడ్, కట్ట రమేష్, నేరెళ్ల రమేష్, కారంగుల శ్రీనివాస్, సిహెచ్ భాస్కర్, జి. సత్యనారాయణ, జమీల్, తాజుద్దీన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విరసం 30వ మహాసభలను విజయవంతం చేయాలి

## అమరవీరుల స్తూపం వద్ద కరపత్రం ఆవిష్కరణ



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 20 అక్షరం న్యూస్;**
ఈనెల 24, 25 తేదీల్లో హైదరాబాద్?లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న విప్లవ రచయితల సంఘం (విరసం) 30వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా సంఘాల నాయకులతో కలిసి మహాసభల కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విరసం, సివిల్ లిబర్టీస్ కమిటీ (జూజ) నేతలు మాట్లాడుతూ---గత మూడు దశాబ్దాలుగా విప్లవోద్యమంలోని వివిధ దశల్లో విరసం కీలక పాత్ర పోషిస్తూ ప్రజా పక్ష సాహిత్యాన్ని విస్తరింపజేస్తోందని పేర్కొన్నారు.నక్సల్బరీ, శ్రీకాకుళం రైతాంగ పోరాటాల నుంచి ఉద్భవించిన విప్లవ భావజాలాన్ని సాంస్కృతిక రంగంలో ముందుకు తీసుకెళ్లడంలో విరసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సమాజంలో నెలకొన్న సామాజిక అసమానతలు, కుల--మత పీడనలకు వ్యతిరేకంగా కథలు, కవిత్వం, నవలలు, సాహిత్యం, కళారూపాల ద్వారా దీర్ఘకాల ప్రజాపంథా, వర్గపోరాట ఆవశ్యకతను ప్రజల్లో చైతన్యపరుస్తోందని అన్నారు.ప్రస్తుతం సాంస్కృతిక, భావజాల దాడుల ద్వారా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కులం--మతం పేరుతో సమాజాన్ని విభజిస్తున్నారని విమర్శించారు. ఆర్థిక వ్యూహాల పేరిట ప్రజలకు డబ్బులు పంచుతూ ఉద్యమ నిర్మాణాలకు వ్యతిరేకంగా వ్యవస్థలను బలోపేతం చేస్తున్నారని, రాజకీయ కుట్రలతో దళారీ నాయకత్వాన్ని ముందుకు తెస్తున్నారని ఆరోపించారు. మేధావులపై నిర్బంధాలు, నిరసనకారులపై దాడులు వంటి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలతో ప్రభుత్వం ప్రజలపై యుద్ధం చేస్తోందని తెలిపారు.
ఈ పరిస్థితుల్లో విరసం తన 30వ మహాసభలను నిర్వహిస్తోందని పేర్కొంటూ---ఈ మహాసభల్లో ప్రముఖ తమిళ రచయిత్రి సుకీర్త రాణి, కేరళ మార్క్సిస్ట్ నాయకులు అజిత్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సరోజ్ గిరి, నర్ల రవి, ప్రొఫెసర్ హరగోపాల్, కళ్యాణ్ రావు, సీమా ఆజాద్, పాణి తదితరులు వక్తలుగా పాల్గొంటారని తెలిపారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, కవులు, కళాకారులు, మహిళలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు బండారి రాజలింగు, బండి శంకర్, శ్రీపతి రాజగోపాల్, నక్క సత్యనారాయణ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, కార్యవర్గ సభ్యులు కే. రాజు, కే. అంజన్న, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెల్తురు సదానందం, ఝూఖ రాష్ట్ర నాయకులు ఐత బాపు, ప్రజా సంఘాల నాయకులు మల్లేశం, చూ×ఖీఖ జిల్లా నాయకులు కోరేపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఎన్?టీపీసీ మేడిపల్లి సెంటర్?లోని చిలుకలయ్య గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావికంటి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
ఈ సందర్భంగా అమ్మవారికి గాజులతో విశేష అలంకరణ చేసి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో పాల్గొని ఓడి బియ్యం సమర్పించి మంగళహారతులతో అమ్మవారిని భక్తితో శ్రద్ధలతో ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో నిండిపోయింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేయగా, అన్నవితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అమ్మవారి కృపతో సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘానికి చెందిన మహిళా సభ్యులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, నిర్వాహకులు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# జాతరకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
: సమ్మక్క సారాలమ్మ జాతర ఏర్పాట్ల పనులను శుక్రవారం ఆర్జీ 1 జియం లలిత్ కుమార్ మున్సిపల్ అధికారులతో తో కలసి లిరామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌లి స్వయంగా పర్యవేక్షించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.అనంతరం సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని లిఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కైట్ ఎగిరేసి పండుగ సందడి లో పాల్గొన్నారు. నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంతానికి రక్ష

**- మేయర్ పీఠం బీఆరచవతీతీచస్ పార్టీ గెలిస్తేనే ఈ ప్రాంత అభివృద్ధి**
**-దశాబ్దాల కళ మెడికల్ కళాశాల**
**ఈ ప్రాంతానికి తీసుకువచ్చిన ఘనత నాది**
**- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి**
**జిల్లా టిఆరచవతీతీచస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్**
**-100 మందితో బీఆర్ఎస్ పార్టీలో**
**కాంగ్రెస్ నాయకుడు కందుకూరి శ్రీనివాస్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం ప్రజలందరికీ
బీఆర్ఎస్ పార్టీ రక్ష అని రామగుండం లో బీఆర్ఎస్ పార్టీ మేయర్ గా గెలిస్తేనే ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. 46 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుకూరి శ్రీనివాస్ బీ.ఆర్.ఎస్ పార్టీ తో పాటు 200 మంది బీ.ఆర్.ఎస్ పార్టీ చేరారు. వారిని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభయాస్తం కార్డు ఇచ్చి నెల రోజుల్లో హామిలను అమలు చేస్తామని ఓట్లు వేయుంచుకుని రెండు సంవత్సరాల గడుస్తున్న హామిలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతుంది కాంగ్రెస్ పార్టీ అన్నారు.
వృద్ధులకు నాలుగు వేలు పెన్షన్ మహిళలకు 2500 రూపాయలు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారంవిద్యార్థులకు స్కూటీలుఇస్తామని అబద్ధపు హామీలను చెప్పిన మట్లస చేశారన్నారు. మట్లసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజమనిమున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను అభయ హస్తం బాకీ కార్డులను చూపించి హామీలు ఎందుకు నెరవేర్చలేదని నీలదీయాలని అన్నారుగత రెండు సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గంలో కమీషన్లు కూల్చివేత మాత్రమే జరుగుతున్నాయనిఅభివృద్ధి సాకుతో చిరు వ్యాపారుల దుకాణాలు కుల్చి వారిని రోడ్డున పడేసారన్నారు.మా హాయంలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువేళ్లామని చెప్పారు. దశాబ్దాల కల అయిన మెడికల్ కళాశాల రామగుండం తీసుకువచ్చి 510 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయించాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం ఈ ప్రాంతానికి తీసుకు వచ్చామన్నారు రామగుండం పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. 46 వ డివిజన్ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గా కందుకూరి శ్రీనివాస్ ఆయన ప్రకటించారు. నాయకులు మిర్యాల రాజి రెడ్డి మూల విజయ రెడ్డి గోపు అయిలయ్య యాదవ్ పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి నడిపెల్లి అభిషేక్ రావు నడిపెల్లి మురళీధర్ రావు సింహచలం రత్నాకర్ జక్కుల తిరుపతి రవి ఎంచర్ల మహేష్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి నిరోధకంగా మారుతున్న కాంగ్రెస్

- **బీజేపీ కిసాన్ మొర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**




చొప్పదండి/ కరీంనగర్, జనవరి 20 (అక్షరం న్యూస్ )
పేదలకు ఇన్నాళ్లు 100 రోజులుగా ఉన్న ఉపాధి హామీ పనిని 125 రోజులకు పెంచుతున్న విబిజీ రాంజీ ఉపాధి చట్టాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ పేదల అభివృద్ధికి నిరోధకంగా మారిందని బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి దుయ్యబట్టారు. చొప్పదండి మండలంలోని ఎసచవతీతీచరచవతీతీచర్ ఫంక్షన్ హాల్లో బీజేపీ రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు 25 రోజులు పని దినాలు పెంచడమే కాకుండా బయో మెట్రిక్ అటెండెన్స్ తో పేదలకు అందించవలసిన కూలీని కచ్చితంగా 15 రోజులలో అందేలా కూలీల జీవన ప్రమాణాలు పెంచేలా చేసిన విబిజి రాంజీ చట్టాన్ని చేస్తూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పేదల పక్షపాతినని నిరూపించుకున్నదని కృష్ణారెడ్డి పేర్కొన్నారు యూపీఏ ప్రభుత్వ హయాంలోని 2004 నుంచి 2014 వరకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం లక్ష 90 వేల కోట్లు కేటాయిస్తే నరేంద్ర మోడీ సర్కార్ 2014 నుంచి 2024 వరకు 8 లక్షల కోట్ల రూపాయలు ఉపాధి హామీపై ఖర్చు పెడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీని ఉద్యమంలా నడుపుతున్న ఘనత మోడీ సర్కార్ ధని ప్రశంసించారు. ఇప్పుడు విబిజీ రాంజీ చట్టంతో ఉపాధి హామీ పథకానికి ఏటా 86 వేల కోట్లకు బదులుగా 1,50,000 కోట్ల రూపాయలు నిధులు పెంచారని తెలంగాణకు కూడా ఏటా 340 కోట్లు ఉపాధి హామీ నిధులు అధికంగా కేంద్రం ఇవ్వబోతుందని వి బి జి రామ్ జి తో తెలంగాణ సహా దేశంలోని అన్ని రాష్ట్రాలలోని గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఉపాధి లభించడంతోపాటు ఆదాయం పెరుగుతుందని గ్రామాలలో మౌలిక వసతులు పెరుగుతాయని, నీటి నిల్వ వసతుల పెరుగుదలతో భూగర్భ జలాలు పెరుగుతాయని దేశమంతా వీబీజీ రాంజీ కార్యక్రమాన్ని సమర్తిస్తుంటే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం శోచనీయమని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు గొల్ల గట్టయ్య తోట కోటేష్, చిట్యాల పెల్లి ఉపసర్పంచ్ బాలు, మాజీ ఉపసర్పంచ్ లు విలాసాగరం అంజయ్య, బైరగోని కిట్టు గౌడ్, కుక్కల అంజయ్య ,దామెర మధుసూదన్ రెడ్డి, కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్,పురం శెట్టి సతీష్, , తాళ్లపల్లి రవి, రాపల్లి శ్రీనివాస్, ముదిగంటి దుశాంత్ రెడ్డి, చాతర్ల శ్రీనివాస్, సాదుల రమేష్, దయ్యాల శేఖర్పాలోజి వెంకటరమణ గుండె వెంకటేష్, గాండ్ల వేణు సింగసాని కనకయ్య, ఊకంటి రాజకుమార్ రెడ్డి, సముద్రాల శంకర్, బద్దెనపల్లి లచ్చయ్యతమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని సమ్మక్క సారలమ్మ
# జాతరపై సమీక్షించిన రామగుండం ఎమ్మెల్యే





జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
సమ్మక్క సారలమ్మ జాతరలో మిగిలిన పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలనీ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో అధికారులతో జరిపిన సమీక్ష సమావేశంలో ఆదేశించారు. గోదావరిఖని గోదావరి నది ఒడ్డున జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులపై మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్జీ వన్ జీఎం లలిత్ కుమార్ తోపాటు జాతర కార్యనిర్వహణ అధికారి కాంతారెడ్డి, జాతర కమిటి అద్యక్షులు పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, సింగరేణి శ్రీనివాస్ పాల్గొనగా జాతర ప్రాంగణంలో మిగిలివున్న పనులను త్వరగా పూర్తి అ యా ్య లా చూడాలని అధికారులను కోరారు. సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణంలో పనులు పూర్తికాగా జాతర బయట భక్తులు విడిది చేసేలా మంచినీటి వసతి, స్నానాల గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణాలు తొందరగా చేపట్టాలని ఆజ్ఞాపించారు. జాతర కార్యనిర్వహణ అధికారి, కమిటి సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని సూచించారు. జాతర లోపలకి రావడానికి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎక్కువ సమయం లేదని ఉన్న సమయాన్ని వినియోగిస్తూ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. జాతర జరిగే నాలుగు రోజులు తాను కూడా కుటుంబ సభ్యులతో ఇక్కడే ఉంటామని వెల్లడించారు. సమీక్ష సమావేశం అనంతరం జాతర కార్యనిర్వహణ అధికారి, జాతర కమిటి అద్యక్షుల సమక్షంలో జాతర కమిటీలను, ఇంచార్జీలను నియమించుకున్నారు. ఈ సందర్భంగా జూూ కాంతారెడ్డి, జాతర కమిటి అద్యక్షులు పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు జాతర జరిగే ప్రదేశంలో పనులన్నీ పూరి అయ్యాయని, ఇంకా కొన్ని బయట పనులు మిగిలాయన్నారు. వాటిని కూడా తొందరలోనే పూర్తి చేసి భక్తులకు జాతర నాటికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామన్నారు. ఈనెల 28 నుండి 31వ తేదీ వరకు జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -20(అక్షరం న్యూస్ )
ముస్తాబాద్ మండలం లోని బంధానకల్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని చక్కగా అందిస్తున్నందుకు మధ్యాహ్న భోజన సిబ్బందిని అభినందించి ప్రతిరోజు అదే విధంగా నాణ్యమైన పౌష్టికారమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కోరారు.పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రధాన ఉపాధ్యాయుడికి విజ్ఞప్తి చేశారు.

## భక్తి శ్రద్ధలతో వాసవి మాత అత్మార్పణ దినోత్సవం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -20(అక్షరం న్యూస్ )
ముస్తాబాద్ మండల కేంద్రం లో ఆర్య వైశ్యుల ఆరాధ్య దేవత ఐనా శ్రీ వాసవి మాత అత్మార్పణ దినోత్సవం స్థానిక మార్కెట్ ఆవరణలో ఉన్న శివాలయం లో ఘనంగా నిర్వహించారు. వాసవి మాత చిత్ర పటానికి అభిషేకం, 108పూలతో అర్చన. తో పాటు.శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ మాతా, వాసవీ చాలీసా, వాసవీ అష్టోత్తరం పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ధర్మ పరిరక్షణ కోసం ఆమె త్యాగం గొప్పదని, మహిళా శక్తి, ధైర్యం ధర్మనిష్టకు ప్రత్యేకగా దీవి నిలిచిందని. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 2020 మున్సిపల్ ఎన్నికల 5 వ వార్డు బీజేపీ అభ్యర్థి సురేష్ కాంగ్రెస్ లో చేరిక



చొప్పదండి /కరీంనగర్,జనవరి 20 (అక్షరం న్యూస్ )
చొప్పదండి పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఒలుగొత్తుల సురేష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సురేష్ కి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని రాబోవు చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మనుపాటి మల్లేశం, ఒలుగొత్తుల నరసయ్య, ఇరిశెట్టి సునీల్, మావురపు అజయ్ ఉన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే రిఫరీ-జడ్జ్ గాదపసునూటి చందు ఉత్తీర్ణత




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
హైదరాబాద్ సరూర్ నగర్, ఇండోర్ స్టేడియంలో జనవరి 18న కరాటే ఇండియా ఆర్గనైజేషన్, తెలంగాణా స్పోర్ట్స్ కరాటే డూ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే రిఫరీ -జడ్జ్ ఎక్సమినేషన్ సెమినార్ లో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణానికి చెందిన డ్రాగన్ షాటోకాన్ కరాటే క్లబ్ కరాటే మాస్టర్ పసునూటి చందు, గ్రేడ్, ఏ" గ్రేడ్ ఉత్తీర్ణత సాధించారు.. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కరాటే క్రీడాకారులు, శిక్షకులు, రిఫరీ అభ్యర్థులు ఈ సెమినార్ లో పాల్గొనగా చందు తన ప్రతిభను చాటుకుని రిఫరీ -జడ్జ్ సెమినార్ లో ఏ గ్రేడ్" గా అర్హత సాధించడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.. ఈ సందర్భంగా కరాటే ఎఫ్ కె ఏఇండియా చీఫ్ క్యోషి రచ్చ శ్రీను బాబు, రచ్చ భవానిచంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎఫ్ ఎస్ కె ఏ కోర్డినేటర్ ఆరు ముళ్ళ, పవన్. పెద్దపల్లి జిల్లా కరాటే స్పోర్ట్స్ డూ మాస్టర్స్ పసునూటి శంకర్, కరాటే శ్రీనివాస్, ఫిసికల్ ఏడ్యుకేషన్ ఫౌండేషన్ అఫ్ ఇండియా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో-ఆర్డినేటర్ తగరం శంకర్, ఒడ్డేపల్లి సురేష్, మంథని నాగరాజు, ఆరాబోతు రాము ఇతర మాస్టర్స్ పసునూటి చందు ను అభినందించారు .ఈ కార్యక్రమం లో పలువురు క్రీడాకారులు,శిక్షకులు, క్రీడాఅభిమానులు,చందుకు శుభాకాంక్షలు తెలిపారు.చందు సాధించిన ఈ ఘనత గోదావరిఖని పట్టణాశీ తో పాటు పెద్దపల్లి జిల్లాకే గర్వకారణం అని పలువురు కొనియాడారు

## రామగుండం కార్పోరేషన్ లో ఎన్సీపీ పార్టీలో నాయకుల చేరిక




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎా ధ ని క౦ రా మ గు ం డ ం కార్పోరేషన్ 47వ డివిజన్ కు చెందిన నాయకుడు యండి బషీర్ తన అ ను చ రు ల తో మ ం గ ళ వా ర ం నే ను నే ష న లి స్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ సమక్షంలో 47వ డివిజన్ కు చెందిన పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎన్సీపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్, యండి బషీర్ తో పాటు ఇతరులకు ఎన్సీపీ పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ " నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తరపున రాబోయే కార్పోరేషన్ ఎన్నికలలో పోటీ చేయాలనే సంకల్పంతో యండి బషీర్, ఆయన అనుచరులు సుమారు 200 మందికి పైగా ఎన్సీపీ పార్టీలో చేరడం శుభపరిణామమని, రామగుండం కార్పోరేషన్ లో ఎన్సీపీ జెండా ఎగరేస్తామని అన్నారు. యువకులు, మహిళలు ఎన్సీపీ పార్టీలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు.



# పోలీసులు పట్ల ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాలి

- **వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్**

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 20 :

పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారి సమస్యను సావధానంగా విని సమస్యను పరిష్కరించడంలో పోలీసులు తమదైన పాత్రను పోషిస్తూ పోలీసుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించుకోవాలని వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ విచ్చేయగా ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ అయనకు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ముందుగా డీసీపీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తనిఖీల్లో భాగంగా డీసీపీ





పోలీస్ కిట్ లను పరిశీలించారు. అనం తరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.తదనంతరం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు,రికార్డు రూమ్, క్రైమ్ ప్రాపర్టీ, నేరాలు పట్టుబడిన వాహనాలు, స్టేషన్ రికార్డ్స్, క్రైమ్ రికార్డ్ లను అయన తనిఖీ చేసారు.అదేవిధంగా సైబర్ క్రైమ్, డ్రగ్స్, గంజాయి,రోడ్డు భద్రత, వంటి పట్ల పోలీసులు గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కార్యక్ర మాలు చేపట్టాలని ఆయన సూచించారు.ఇట్టి తనిఖీల్లో స్టేషన్ ఘనపూర్ ఏసిపి భీమ్ శర్మ, జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నామపూర్‌లో వారసంత(అంగడి) ప్రారంభం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-20(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలంలోని నామపూర్ గ్రామంలో మంగళవారం వారసంతను గ్రామ పంచాయతీ సర్పంచ్ మాదాసు అనిల్, ఉపసర్పంచ్ తాడేపు కొమురయ్య, పాలక వర్గం ప్రజల తో అధికారికంగా ప్రారంభించారు. పలు గ్రామాలకు మధ్యలో సౌకర్యవంతమైన ప్రాంతంగా ఉన్న నామపూర్ లో దీనిని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు కూరగాయలు, నిత్యావసర వస్తువుల కొనుగోళ్ల కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండగా, నామపూర్ లో వారసంత ప్రారంభం కావడంతో పరిసర గ్రామాల ప్రజలకు దూర ప్రయాణం తప్పనుంది.వారసంతకు ఈ ప్రాంతంలోని ప్రజలు తరలివెళ్లి తమకు కావాల్సిన నిత్యావసర సరుకులు, కూరగాయలు కొనుగోలు చేసుకొని వ్యయప్రయాసాలకు ఓర్చి వెళ్లి వస్తున్నారని అన్నారు. వారసంతను అందుబాటులోకి తేవడంతో సమీప గ్రామ రైతులు పండించే కూరగాయలను నేరుగా సంతలో విక్రయించాలన్నారు వారసంతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు . వివిధ ప్రాంతాల నుంచి వారసంతకు తరలి వచ్చిన వ్యాపారులకు ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు

## 2020 మున్సిపల్ ఎన్నికల 5 వ వార్డు బీజేపీ అభ్యర్థి సురేష్ కాంగ్రెస్ లో చేరిక

- **2020 మున్సిపల్ ఎన్నికల్లో 5 వ వార్డు బీజేపీ అభ్యర్తిగా**
- **6 ఓట్ల అతి స్వల్ప తేడాతో కౌన్సిలర్ గా ఓటమి**



చొప్పదండి /కరీంనగర్,జనవరి 20 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఒలుగొత్తుల సురేష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సురేష్ కి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని రాబోవు చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మనుపాటి మల్లేశం, ఒలుగొత్తుల నరసయ్య, ఇరిశెట్టి సునీల్, మావురపు అజయ్ ఉన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తు తెలియని శవం లభ్యం





చొప్పదండి /కరీంనగర్,జనవరి 20 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం రేవెల్లి గ్రామ శివారు ప్రాంతంలో గల ఎస్సారెస్పీ కెనాల్ లో సోమవారం రోజు గుర్తు తెలియని పురుషుని మృతదేహం లభ్యమైందని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు.వయసు సుమారు 40- 45 సంవత్సరాలు, ఎత్తు సుమారు 5 అడుగుల 6 అంగుళాలు, తెలుపు శరీర రంగు, ఒంటిపై మెరూన్ రంగు టీ షర్ట్ , నలుపు రంగు ప్యాంట్ , కుడిచేది భాగంలో సిఎచ్ స్వాతి అని పచ్చబొట్టు ఉందని,జేబులో లభించిన చీటీ లో చెన్న సురేష్ బాల్కొండ వాసి గా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంపై పంచాయతీ కార్యదర్శి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు.

## యువత కు క్రికెట్ కిట్టు అందచేసిన చీకోడ్ సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-20(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామ సర్పంచ్ బొమ్మేన ఆంజనేయులు,ఇచ్చినా హామీ మేరకు, గ్రామ యువత కోరిక మేరకు రూ. రూ. 7000వేల రూపాయల విలువైన (రెండు క్రికెట్ బ్యాట్లు, 6స్టంప్స్, రెండు టెన్నిస్ బాల్స్ మంగళవారం అందజేశారు. యువతను క్రీడాకారులుగా ప్రోత్సహించి, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడలలో రాణించి గ్రామానికి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు. క్రీడలను బలోపేతం చేయడానికి సహకరిస్తానని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. యువత ప్రతిభను ప్రోత్సహిస్తున్న సర్పంచ్ సేవలను గ్రామ యువత అభినందించింది

## మోడల్ పాలిటెక్నిక్ టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మాంటిస్సోరి విద్యార్థులు

హుస్నాబాద్/సిద్దిపేట జనవరి 20(అక్షరం న్యూస్)




హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో 2027 సంవత్సరానికి గాను పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాసేటువంటి విద్యార్థులకు అవగాహన కోసం విద్యార్థులకు మోడల్ టెస్టును నిర్వహించారు. 350 పైగా విద్యార్థులు ఈ టెస్ట్ లో పాల్గొనగా మాంటిస్సోరి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రథమ బహుమతి జి.శ్రీ రామన్ సాధించాడు. దీనితోపాటుగా ఎన్. నక్షత్ర అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు సాంకేతికతను ఉపయోగించుకొని సాగు ఖర్చును తగ్గించుకోవాలి

- **వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.విశ్వతేజ**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జనవరి 20: రైతులు రాబోయే రోజులలో సాంకేతికతను పూర్తి స్థాయిలో ఉపయోగించుకొని సాగు ఖర్చులను తగ్గించుకోవాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. విశ్వతేజ అన్నారు. మం డలంలోని కన్నాయిపల్లి గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో డ్రోన్తో నేరుగా వరి విత్తే విధానాలపై మం గళవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త విశ్వతేజ మాట్లాడుతూ రైతులకు కూలీల ఖర్చుతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవడానికి డ్రోన్ సహాయంతో నేరుగా అతి తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో వరి విత్తు కోవచ్చునని తెలిపారు. ఈ సాంకేతికతను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, మారుత్ డ్రోన్స్ వారి సౌజన్యంతో దేశంలో అభివృద్ధి చేసి రాబోయే రోజులలో రైతులకు అందుబాటులోకి తీసుకరావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత, వై.యాదగిరి, ఎవో కరుణాకర్, ఎఇవో కల్పన, ఇద్రవేను, అభ్యుదయ రైతులు సోమిరెడ్డి, గాల్రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ అభ్యర్థి శ్రీకాంత్ గౌడ్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు




కరీంనగర్,తిమ్మాపూర్ జనవరి 20 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండల పరిధిలోని అలుగునూర్ 8వ డివిజన్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ కోసం ముంజ శ్రీకాంత్ గౌడ్ దరఖాస్తు చేసుకున్నారు.రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 8వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయాలని ఆశిస్తూ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసంఅధికారికంగా దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ డీసీసీ, మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ టికెట్ మంజూరు చేయాలని కోరుతూ అప్లికేషన్ సమర్పించారు. పార్టీ బలోపేతం కోసం, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తనవంతు బాధ్యత నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు. 8వ డివిజన్ ప్రజల మద్దతుతో గెలుపు సాధిస్తామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కేజీ వీల్స్ వాహనాలు రోడ్లపైకి వస్తే సీజ్
- ప్రయాణికులకు వీధి కుక్కల బెడద లేకుండా చర్యలు
- రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 20 అక్షరం న్యూస్;

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీలి తో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించి అక్కడ ప్రమాదాల నియంత్రణ కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు పై వాహనాల వేగాన్ని తగ్గించేందుకు అవసరమైన మేర స్ప్రింక్లర్స్ , స్పీడ్ బ్రేకర్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్డు పై పశు వులు విడిచిపెట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ 10 వేల రూపాయల జరిమానా విధించాలని, పశువులను గోశాలలకు తరలించాలని అన్నారు. జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రధాన రోడ్లపై మధ్యలో ఆర్టీసీ బస్సులు ఆపకుండా సంబంధిత బస్ స్టాప్ ల వద్ద మాత్రమే ఆపేలా చూడాలని అన్నారు. హెచ్.కే.ఆర్ సిబ్బంది మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పెద్దపల్లి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన మేర రొడ్డు విస్తరణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. డివైడర్ లను పరిశీలించి అక్కడ ప్రమాదాల జర్గకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రోడ్ల పై కేజీ వీల్స్ తో ప్రయాణించే ట్రాక్టర్లు, ఇతర వాహనాల పై ట్రాఫిక్ పోలీస్ అధికారులు అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ భారీ జరిమానాలు విధించాలని, జరిమానా విధించిన తర్వాత కూడా కేజీ వీల్స్ వాడుతున్న వాహనాలను సీజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీ వీల్స్ వాడుతున్న వాహనాలకు జారీ చేసిన జరిమానాలను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. గత సంవత్సరం జరిగిన ప్రమాదాల పై రిపోర్ట్ ఆధారంగా పట్టణ ప్రాంతాలలో రోడ్డు స్ట్రిప్స్ , రేడియం స్టిక్కరింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. టౌన్ లో ట్రాఫిక్ నియంత్రణ కోసం యూ టర్న్ ల పై సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. హిట్ అండ్ కేసుల బాధితులకు నష్టపరిహారం అందించేందుకు ప్రతిపాదనలు త్వరగా పంపాలని కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు. రహదారి పక్కన ఉన్న పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్ లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. రోడ్డుపై ప్రమాదాలు సంభవించినప్పుడు 108 వాహనాలు త్వరగా వచ్చే విధంగా అవసరమైన మ్యాపింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల అంబులెన్స్ గత 6 నెలల కాలంలో ఎన్ని ప్రమాదాల కేసులు అటెండ్ అయ్యారు, ఏ ఆసుపత్రికి తరలించారు వంటి అంశాల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలో ఉల్లంఘన కేసుల నమోదు పెరగాలని, జరిమానాలు విధించడంతోపాటు వాటిని కలక్ట్ చేయడంపై కూడా శ్రద్ధ పెట్టాలని అన్నారు. డ్రంక్ ఉ డ్రైవ్ చెకింగ్ పెంచాలని అన్నారు. రోడ్డుకు సమీపంలో ఉన్న వైన్ షాప్ తరలింపు అవకాశాలు పరిశీలించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా వీధి కుక్కల బెడద ప్రయాణికులకు ఇబ్బందులు కల్గించవద్దని, పట్టణాలలో మాత్రమే కాకుండా గ్రామాలలో కూడా వీధి కుక్కల సమస్య పరిష్కారం పై దృష్టి సారించాలని అన్నారు. రోడ్డుపై ప్రమాదం జరిగినప్పుడు ఆయుష్మాన్, ఆరోగ్యశ్రీ పథకాలు అమలయ్యే ఆసుపత్రిలో వైద్య ఖర్చుల నిమిత్తం లక్షా 50 వేల వరకు నేరుగా చెల్లించవచ్చని, ఎవరు కూడా ఆసుపత్రిలో వైద్యం నిరాకరించడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా రవాణా అధికారి రంగారావు, ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, రమేష్, మనోహర్ ట్రాఫిక్ సిఐ, ఎసచవతీతీచ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధం కావాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశం
- జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిస్తాం: కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /జనవరి 20 /అక్షరం న్యూస్ –

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికార యంత్రాంగం పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవితో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు మరియు మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్?లో ఆమె మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా బ్యాలెట్ బాక్సుల సిద్ధం చేయడం, నామినేషన్ కేంద్రాల ఏర్పాటు, ఫ్లయింగ్ స్క్వాడ్ల నియామకం మరియు పోలింగ్ సిబ్బందికి శిక్షణ వంటి అంశాల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా సమస్యాత్మక కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసి, స్ట్రాంగ్ రూమ్?ల వద్ద పటిష్ట భద్రత కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్?లోని 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 34 వార్డులు, క్యాతనపల్లిలోని 22 వార్డులు, చెన్నూర్ మున్సిపాలిటీలోని 18 వార్డులు మరియు లక్సెట్టిపేట మున్సిపాలిటీలోని 15 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. ఈ ఐదు మున్సిపాలిటీల పరిధిలో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారుల నియామకం ఇప్పటికే జరిగిందని, అధికారుల సమన్వయంతో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేస్తామని కలెక్టర్ కమిషనర్?కు నివేదించారు. ఈ సమావేశంలో జిల్లా మున్సిపల్ కమిషనర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## లక్ష్మీపురంలో ఐ మాక్స్ లైట్లు ఏర్పాటు



కాల్వ శ్రీరాంపూర్/జనవరి 20/అక్షరం న్యూస్:

మండలంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ మ్యాకల లావణ్య జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీపురం గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ పొదుపు,మెరుగైన వెలుతురు కోసం ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ లావణ్య జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ జంగిలి తిరుపతి,వార్డ్ సభ్యులు పంచిక రజిత మల్లేష్,బోయిని చందర్,బోయిని పూల ఐలయ్య, ఉమ్మారెడ్డి చంద్రకళ,సమ్మిరెడ్డి, కొండిల్ల అశోక్, నల్లకొండిల్ల సుజాత స్వామి,నల్లకొండిల్ల లింగయ్య, కార్యదర్శి మాదాసి ప్రసద్, తదితరులు ఉన్నారు. .

## గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జనవరి 20:

మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ శాగ నరేందర్(46)

మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. మృత దేహానికి ఆటో యూనియన్. సిఐటీయు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థిక –సహాయం అందించి అదుకోవాలని గ్రామస్థులతో పాటు ఆటో యూనియన్, సిఐటీయు నాయకులు కోరారు. కార్యక్రమంలో పొదల నాగరాజు, శ్రీనివాస్, పరుశరాములు, యాదగిరి, నర్సింగరావు, సత్యనారయణ, అశోక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు సన్మానం



కాల్వ శ్రీరాంపూర్/జనవరి 20/అక్షరం న్యూస్:

మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు హనుమకొండ గిరిజన భవన్ లో జరిగిన జాతీయ కరాటే పోటీలలో పాల్గొని, విజేతలుగా గెలిచి,మెడల్స్ సాధించిన విద్యార్థులు కొండిల్ల మహాలక్ష్మి, ఆదిత్య, నల్లకుంండిల్ల మనోజుల, ఈరవేణ హరీష్, గోల్డ్ మెడల్ సాధించగా, విజయం సాధించిన విద్యార్థులను లక్ష్యం పురం సర్పంచ్ మేకల సర్పంచ్ లావణ్య జనార్దన్ రెడ్డి, పెద్దంపేట సర్పంచ్ దాసరి సునీత స్వామి, విద్యార్థులను శాలువాతో సన్మానించారు. విద్యార్థులు జాతీయస్థాయిలో పాల్గొని విజేతలుగా నిలవాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. కరాటే మాస్టర్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కొండిల్ల సదానందం ను, సర్పంచ్లు విద్యార్థులు ఇరువురు కలిసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగిల్ తిరుపతి, వార్డు సభ్యులు నల్లకొండిల్ల సుజాత స్వామి, పంచిక రజిత మల్లేష్, బోయిని చందర్, పూల ఐలయ్య, అశోక్, ఉమ్మిరెడ్డి చంద్రకళ సమ్మిరెడ్డి, అలాగే గ్రామ ప్రజలు లక్ష్మయ్య, రాయ మల్లు,వీరేశం, గురజాల గణపతిరెడ్డి,చేరలు,విజయ్, రమేష్, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

- గోడప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రవేశానికి అవకాశం



మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /జనవరి 20 /అక్షరం న్యూస్ –

జిల్లాలోని మైనారిటీ గురుకుల విద్యాసంస్థల్లో ఐదవ తరగతి నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరం వరకు ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం నస్పూర్?లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి దీనికి సంబంధించిన గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశం కోరే విద్యార్థులు ఆన్?లైన్ ద్వారా్ స్త్రఎ–తీవఅర్వశ్రీఖఅస్త్రుఖఆ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్?సైట్?ను సందర్శించి దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తు విధానం లేదా ఇతర పూర్తి వివరాల కోసం కంట్రోల్ రూమ్ నంబర్ 7331170790 లో సంప్రదించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి ఎండి. తాహేరుద్దీన్, అకాడమీ సమన్వయకర్త రిజ్వాన్, ప్రిన్సిపాల్స్ మందపెల్లి సంధ్య, గోపి, సమ్మయ్య, నీలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం...

- బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరం న్యూస్)

బీఆరచవతీతీచస్ పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి మాతృమూర్తి, జాలిముడి గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల అరుణ కుమారి మృతి పట్ల బీఆరచవతీతీచస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆమె గ్రామ సర్పంచ్ గా ప్రజలతో ఆత్మీయంగా మమేకం అవటం తో పాటు గ్రామ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆమె కుమారుడు, బీఆరచవతీతీచస్ పార్టీ మధిర మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకోని పరామర్శించారు. ఆమె ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టి అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి





సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టి అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ...తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన..కుర్నవల్లి సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి/ 20 తల్లాడ (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ పై అసభ్యకరమైన పదజాలాలతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ప్రచారం చేసిన ప్రత్యర్థి వర్గీయులు పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.





కుర్నవల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన ఎక్కిరాల శేషమ్మ బిఆరచవతీతీచస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ మరో వర్గం నుంచి సర్పంచ్ గా ఎన్నికయింది. అప్పటినుంచి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు తనపై అసభ్యకరమైన పదజాలాలతో తన ఫోటో పెట్టి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి తనను అవమానించే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తన ఫోటోతో అసభ్యకర మైన పదజాలాలతో సోషల్ మీడియాలో ప్రచారం చేసిన ఏడుగురు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 తల్లాడ ( అక్షరం న్యూస్)

జనవరి 23 ,24 ,25 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని (పి.డి.ఎస్.యు) జిల్లా సహాయకార్యదర్శి గాజుల శశికిరణ్ , అన్నారు. తల్లాడ మండలం లో క్రీస్తుజ్యోతి జూనియర్ కళాశాలలో లోని (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 దశాబ్దాలుగా తెలుగు నాట విద్యార్థి సమరశీలోద్యమానికి సంకేతంగా నిలిచింది. ఎందరికో చైతన్యపు బాటను విజ్ఞాన కాంతిని,సమస్యల పై పోరాడే జీవితాన్ని అందించిన సంస్థ. హాస్టల్ సమస్యల నుంచి యూనివర్సిటీల సమస్యల దాకా,హై స్కూల్ అంశాల నుంచి వృత్తి విద్య కళాశాల దాకా ఎన్నో పోరాటాలు చేసి,ఎన్నో విజయాలు సాధించింది. అవినీతిని నిలదీసింది. ప్రభుత్వాలను నిగ్గ దీసింది. ప్రశ్నించింది. విద్య రంగాన్ని శాస్త్రీయ, విజ్ఞాన వెలుగులు అందించాలని, విద్యార్థులు సమాజంతో అనుబంధనంగా జీవించాలనే లక్ష్యంతో పనిచేసింది. పి డి ఎస్ యు సంస్థ తన 23వ రాష్ట్ర మహాసభలను ఖమ్మంలో 2026 జనవరి 23 24 25 తేదీలలో జరుపుకోబోతుంది. ఈ సభలో ఒక చరిత్రక నేపథ్యంలో జరుగుతున్నాయి. విద్యార్థి లోకం, ప్రజాస్వామిక వాదులు ఈ సభలను విజయవంతం చేసే కృషిలో పాల్గొనాలని కోరుతున్నాం. తరగతి గదే సమాజపు గవక్షం – రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే తీరని, వెలుగు పూజలను, మేదో వికాసాన్ని అందించే ఒక ప్రయోగషాల అలాంటి తరగతి గదిని నేటి పాలకులు విజ్ఞాన బండగారంలో మతోన్మాద విషయాన్ని కులోన్మాదా కుళ్లను, ఇరుకు మనస్తత్వాన్ని కారకు కాసాయి తనన్ని, వినియోగదారి సంస్కృతిని, నూరిపోయడానికి కొత్త కొత్త ప్రణాళికలు రచిస్తున్నారు. నూతన విద్యా విధానం పేరుతో చరిత్రనే వెనుకకు తిప్పే పాఠ్యాంశాలను చెప్పిస్తున్నారు. పెట్టుబడి పని ముట్టుగా తయారు చేయడానికి పూనుకుంటున్నారు. చరిత్రను వక్రీకరిస్తూ, విషాన్ని, ప్రజల మధ్య విభజనను ఒక పతాకం ప్రకారం నూరిపోసే యత్నం చేస్తున్నారు. అందుకే పీడిఎస్ యు విద్యార్థి లోకాన్ని ఆ సమత, మమతల, విజ్ఞాన,వికాస, చైతన్య,వెలుగుల వైపు నడిపించాలని కృషి చేస్తున్నది. అందులో భాగంగానే తన ఉద్యమాలను,కర్తవ్యాలను నెమరు వేసుకుని, మరిన్ని సమాజా, విద్యారంగా భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకునేందుకు ఈ మహాసభలను జరుపుకుంటున్నది.విద్యార్థి లోకం,విద్యారంగా మేధావులు పాల్గొని, విజయవంతం చేయాలని కోరుతున్నది.ఈ కార్యక్రమంలో పీడిఎస్ యు నాయకులు ఝాన్సీ, అంకిత, శిరీష , తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.




## శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు అభిషేకాలు...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 /వైరా (అక్షరం న్యూస్)

వైరా వాసవి కళ్యాణ మండపంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి బుధవారం వాసవి మాత. ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఉదయం పూజలు అభిషేకం నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. వాసవి మాత అమ్మవారిని ఆర్యవైశ్య ప్రముఖులు మహిళలు భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులుడాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ఆర్యవైశ్య సంఘం ప్రథమ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు మాట్లాడుతూ త్యాగం ధర్మం సత్యం అనే మూడింటిని జీవనంగా మలుచుకున్న దివ్య మూర్తి శ్రీ వాసవి మాత అని ఆర్యవైశ్య సమాజ గౌరవాన్ని ఆత్మ గౌరవాన్ని రక్షించేందుకు తన ప్రాణాన్ని నేర్పించిన మహా త్యాగశీలి వాసవి మాత అని వారన్నారు. ధర్మం కోసం నిలబడి అన్యాయానికి తలవంచకూడదని వ్యక్తిగత లాభం కన్నా సమాజ మంగళం ముఖ్యమని ఈ పవిత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఆర్యవైశ్యుడు నిజాయితీని తన



వ్యాపార ధర్మంగా సేవ భావాన్ని తన సామాజిక బాధ్యతగా ఐక్యతను తన శక్తిగా మార్చుకోవాలని వారు సూచించారు వాసవి మాత త్యాగం మనందరికీ ఆదర్శమని ఆమె ఆశయం మనకు మార్గదర్శకం అని వాసవి మాత ఆశీస్సులతో ఆర్యవైశ్య సమాజం సత్యం ధర్మం సమృద్ధి మార్గంలో ముందుకు సాగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు మిట్టపల్లి వెంకటరమణ వాసవి క్లబ్ డైమండ్ నూతన అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు నూకల ప్రసాదరావు గజ్జల కృష్ణమూర్తి కొల్లా రాంబాబు ఆర్యవైశ్య సంఘ మండల మహిళా సభ్యులు వాసవి వనిత క్లబ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్ లో పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జనవరి 20:

మండలంలోని ఇబ్రహీంపూర్ లో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్, పశుసం వర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో 48 పశువులకు గర్భకోశ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి అసిపా, సర్పంచ్ పోకల శ్రీనివాస్ ఉప సర్పంచ్ చింత నరేష్, సూపర్వైజర్లు జయపాల్ రెడ్డి, శ్రీనివాస్, గోపాల మిత్రలు చండి కుమార్. పండుగ యాకన్న, పశుమిత్ర సరళ మంగ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/(అక్షరం న్యూస్) జనవరి 20:

రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాల నివారణను అరికట్టడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎసచవతీతీచ డి.నరేష్ అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్లో 'ఎరైవ్.. ఎలైవ్ లో భాగంగా రోడ్డు భద్రత నియమాలపై పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసచవతీతీచ మాట్లాడుతూ అందరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎసచవతీతీచ కట్టమల్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ బరిలో డాక్టర్ కాపా చంద్రకళ ..

- సేవే పరమ వారిదిగా ఆమె సేవలు..
- లయన్స్ క్లబ్బులో చురుకైన పాత్ర..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20/ వైరా ( అక్షరం న్యూస్)

డాక్టర్ కాప చంద్రకళ గత 20 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో వైరా మండలం మరియు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో గైనకాలజీ విభాగంలో విశేష సేవలు అందిస్తూ ఖమ్మం జిల్లాలోని ప్రముఖ గైనకాలజీ నిపుణులు (చల్లని కాన్పుల తల్లి) గా మంచి పేరు సంపాదించారు. భర్త డాక్టర్ కాపా మురళీకృష్ణ అనెస్థిషియా వైద్యునిగా ఉంటూ సేవారంగంలో విశిష్టమైన పేరు సంపాదించారు. డాక్టర్ కాపా చంద్రకళ వైద్య వృత్తిలో ఫుల్ బిజీగా ఉంటూ కూడా సేవ రంగంలో భర్తకు పూర్తి సహాయ సహకారాలు అందించిన వ్యక్తి గా ఉన్నారు. వైరా లయన్స్ క్లబ్ సభ్యురాలుగా ఆమె ఉన్నారు ఉంటూచిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉంటూ ఉన్నత ర్యాంకులు సంపాదించి ఎంబిబిఎస్ ఎండిఓబిజి గ్రాడ్యుయేషన్ గవర్నమెంట్ కాలేజీ లో పూర్తి చేశారు.2007వ సంవత్సరం నుండి వైరాలో ఆమె భర్త సహకారంతో మురళి కృష్ణ హాస్పిటల్ స్థాపించి కొన్నివేల తల్లుల కలలకు ఆనందానికి కారణమయ్యారు. వారు ప్రజలకు చేసిన సేవ ప్రతి ఇంట్లో ఏదో ఒక రూపంలో కనబడుతుంది అంటే అతిషయోక్తి కాదు.విద్యార్థులకు ఎడ్యుకేషన్ సపోర్ట్ మరియు మహిళలకు ఆర్థిక భరోసా (కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు) కొన్ని వేల మందికి కంటి చూపును ప్రసాదించడం గవర్నమెంట్ బడులల్లో మౌలిక వసతులు కల్పించడంలోనూ ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్నానన్న భరోసా కల్పించడంలోనూ వారికి పెట్టింది పేరు.వీరి పాప కూడా తల్లిదండ్రుల బాటలోనే వైద్య వృత్తిని స్వీకరించి త్వరలో గైనకాలజీ ఎండిపూర్తి చేస్తున్నారు. వైరా మున్సిపల్ బరిలో అవకాశం వస్తే నిలబడటానికి ఆమె సన్నద్ధమవుతున్నారు ఇటువంటి సేవ మూర్తి చంద్రకళకు రాజకీయ ప్రాధాన్యత కూడా కలిసి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## కార్పొరేషన్ ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరణ

- అధిష్టానం నిర్ణయమే ఫైనల్.
- సమిష్టిగా కృషి చేసి కాంగ్రెస్ ను గెలిపిద్దాం.
- జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న.



టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 20/ అక్షరం న్యూస్ -:

కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు త్వరలో జరగనున్న కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ నుండి పోటీ చేయు పార్టీ ఆశావాహుల నుండి జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తో కలిసి టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దరఖాస్తులను స్వీకరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలని, అధిష్టానం సర్వే ద్వారా అభ్యర్థుల ఎంపికను నిర్ణయిస్తుందని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కదం తొక్కుదామని, ప్రజా ప్రభుత్వంలో పేదల కోసం తీసుకొచ్చిన అనేక సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ,మాజీ కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు,మండల అధ్యక్షులు చింతలపూడి. రాజశేఖర్,ఆంతోటి.పాల్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్కె గౌస్ , పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## మారుతి తదుపరి ప్రాజెక్ట్‌పై ఊహాగానాలు

టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా తన కంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మారుతి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారారు, ప్రభాస్‌తో చేసిన ప్రతిష్టాత్మక చిత్రం 'రాజా సాబ్' అనంత రం ఆయన తదుపరి ప్రాజెక్టుల గురించి సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు షికారు చేస్తున్నాయి. అయితే, ఈ వార్తలపై తాజాగా ఒక స్పష్టత వచ్చింది, నిజానికి గత కొన్ని రోజులుగా మారుతి ఒక మెగా హీరోతో సినిమా చేయబోతున్నారని, స్క్రిప్ట్ పనులు కూడా పూర్తయ్యాయని కొన్ని వెబ్‌సైట్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. దీనికి తోడు కొన్ని నిర్మాణ సంస్థల పేర్లు, నిర్మాతల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి, ఈ ప్రచారం కాస్తా వైరల్ కావడంతో అభిమానుల్లో అయోమయం నెలకొంది.

తాజా సమాచారం ప్రకారం, మారుతి తదుపరి సినిమా గురించి ప్రస్తుతం ప్రచారంలో ఉన్న వార్తలన్నీ కేవలం పుకార్లు మాత్రమే, అవి పూర్తిగా నిరాధారమైనవని, అందులో ఎటువంటి వాస్తవం లేదని ఆయన పీఆర్ టీమ్ ప్రకటించింది, కేవలం క్లిక్ బైట్స్ కోసం లేదా అంచనాల కోసం సృష్టించిన వార్తలుగా వీటిని పరిగణించాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. మారుతి తన ప్రతి ప్రాజెక్టును చాలా ప్లాన్డ్‌గా అనౌన్స్ చేస్తుంటారు, ఒకవేళ తన తదుపరి సినిమా ఖరారైతే, ఆ వివరాలను ఆయన అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా, సంబంధిత నిర్మాణ సంస్థల అధికారిక ప్రకటనల ద్వారా వెల్లడిస్తారు అని పేర్కొన్నారు. అనధికారిక మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని షేర్ చేయడం వల్ల అనవసరమైన గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని మారుతి సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.

## విజయ్ సేతుపతితో మణిరత్నం సినిమా

**హీరోయిన్‌గా సాయిపల్లవి ఖరారు**



తనదైన నటనతో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న తమిళ నటుడు విజయ్ సేతుపతి వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన సూపర్ స్టార్ రజనీకాంత్ తో జైలర్ 2 తో పాటు టాలీవుడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ డైరెక్షన్ లో స్లమ్ డాగ్ అనే సినిమా అలాగే మరికొన్ని చిత్రాల్లో నటిస్తున్నారు. ఇదిలా ఉండగా విజయ్ సేతుపతి నెక్ట్స్ సినిమాపై కోలీవుడ్ లో ఒక ఆసక్తికర చర్చ జరుగుతుంది. తాజా సమాచారం ప్రకారం, విజయ్ సేతుపతి ప్రముఖ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో ఓ సినిమాలో నటించనున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ కథను మణిరత్నం తొలుత సిలంబరాసన్ టీఆర్ శింబు కోసం రాసుకున్నారట. అయితే కొన్ని కారణాల వల్ల శింబు ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదట. దీంతో అదే కథకు విజయ్ సేతుపతిని హీరోగా ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో విజయ్ సేతుపతికి జోడీగా సాయి పల్లవి నటించనున్నారు. సహజమైన నటనకు పేరు తెచ్చుకున్న సాయి పల్లవి, సుప్రసిద్ధ దర్శకులు మణిరత్నం డైరెక్షన్, విజయ్ సేతుపతి లాంటి పవర్‌ఫుల్ నటుడు కలిసి చేసే ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉంటాయనడంలో సందేహం లేదు. ప్రస్తుతం చేస్తున్న సినిమాల తర్వాత విజయ్ సేతుపతి కెరీర్‌లో ఈ మణిరత్నం సినిమాను సెట్స్ పైకి తీసుకువెళ్లాలా ఎ÷-లాన్ చేస్తున్నారట. ఈ చిత్రం సేతుపతి కెరీర్ లో ఓ ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## నక్షాలు లేని 37 గ్రామాల్లో భూ రీ-సర్వేకు ఏర్పాట్లు పూర్తి కలెక్టర్ కె.హరిత

- వీడియో కాన్ఫరెన్స్? ద్వారా సిసిఎలచవతీతీచ కమిషనర్ లోకేష్ కుమార్ సమీక్ష
- శాస్త్రీయ పద్ధతిలో భూభారతి గ్రామాల సర్వే నిర్వహించాలి



కుమురంభీం ఆసిఫాబాద్ / ఆసిఫాబాద్/ జనవరి 20/ అక్షరం న్యూస్ -

జిల్లాలో ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో భూ రీ-సర్వే ప్రక్రియను అత్యంత పక్కాగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సిసిఎలచవతీతీచ (జజూూ) కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్?లోని సిసిఎలచవతీతీచ కార్యాలయం నుండి రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సర్వే అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రీ-సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామాలలో లైసెన్స్?డ్ సర్వేయర్లను మండలాల వారీగా కేటాయించాలని సూచించారు. రెండో గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేపట్టాలని, ముఖ్యంగా 22ఏ (నిషేధిత భూములు) జాబితా రూపకల్పనను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్?లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.హరిత మాట్లాడుతూ.. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో మ్యాపులు (నక్షాలు) అందుబాటులో లేని 37 రెవెన్యూ గ్రామాలను మొదటి విడత రీ-సర్వే కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ గ్రామాలలో సర్వే నిర్వహించేందుకు అవసరమైన కసరత్తు పూర్తయిందని, గెజిట్ నోటిఫికేషన్ రాగానే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభిస్తామని వివరించారు. 22ఏ నిషేధిత భూముల జాబితాను సిద్ధం చేసి సిసిఎలచవతీతీచ కు సమర్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ విజయ్ కుమార్ మరియు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**సిసిఎలచవతీతీచ కమిషనర్ లోకేష్ కుమార్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరం న్యూస్)

ఎంపిక చేసిన రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సిసిఎలచవతీతీచ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సిసిఎలచవతీతీచ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), సర్వే ల్యాండ్ అధికారులతో భూభారతి గ్రామాల రి సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా సిసిఎలచవతీతీచ కమిషనర్ మాట్లాడుతూ, జిల్లాల వారీగా రీ సర్వేకు ఎంపికైన గ్రామాలలో ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లైసెన్సుడ్ సర్వేయర్లను ఆయా మండలాలకు కేటాయించాలని, 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ అనంతరం పూర్తి శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేపట్టాలని, 22ఎ జాబితాను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలకు ఇప్పటివరకు 3500మంది లైసెన్స్ సర్వేయర్లను కేటాయించినట్లు, ఈ నెలలో మరో 2000 మందిని కేటాయించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నక్షాలు లేని ములుగుమాడు గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని సర్వే ప్రక్రియ చేసినట్లు తెలిపారు. 2వ గెజిట్ నోటిఫికేషన్ జారీ తర్వాత కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, లైసెన్సుడ్ సర్వేయర్లను మండలాల వారీగా కేటాయించి సమన్వయం చేసుకుంటామని తెలిపారు. 22 ఎ నిషేధిత భూముల జాబితాను సిసిఎలచవతీతీచ కు అందించడం జరుగుతుందని తెలిపారు. అవసరమున్న చోట సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ కార్యాలయ నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. భూ భారతి ఎన్ని స్లాట్ బుకింగ్ అయ్యాయి, ఎన్ని పూర్తి చేసినవి రోజువారీ నివేదిక సమర్పించాలన్నారు. స్లాట్ బుకింగ్ ప్రకారం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ కార్యాలయాలకు కావాల్సిన కంప్యూటర్ లు, ప్రింటర్ల సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎం. రాజేందర్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్, రఘునాధపాలెం మండల తహశీల్దార్లు సైదులు, శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాల ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- వసతి సౌకర్యంతో కూడిన ఉచిత నాణ్యమైన విద్య ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి..
- కలెక్టరేట్ నందు మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్?ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరం న్యూస్)

జిల్లా మైనార్టీ గురుకుల పాఠశాలల ప్రవేశాల కోసం, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరాలనుకునే వారు వెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు.తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్?స్టిట్యూషన్స్ సొసైటీ (ు+వీ=జు×ూ) ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్?ను మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో గురుకుల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అర్హత కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అడ్మిషన్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని అన్నారు.ఇంటర్మీడియట్ తో పాటు, 6, 7, 8 తరగతుల్లో ఉన్న బ్యాక్? లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ అడ్మిషన్లకు సంబంధించి గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్, తెలంగాణ మైనారిటీ విద్యాసంస్థల ప్రాంతీయ కో ఆర్డినేటర్ ఎం.జె. అరుణ కుమారి, గురుకుల పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పూర్తి స్థాయి చర్యలు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- సురక్షిత డ్రైవింగ్ తో రహదారి ప్రమాదాలను నివారించవచ్చు..
- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి..
- కలెక్టరేట్ లో రోడ్డు భద్రత కమిటీ చర్యల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరం న్యూస్)

జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 30 జంక్షన్ ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు జంక్షన్ లు, ప్రధాన రహదారులపై జరిగే ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత కమిటీ చేపట్టిన చర్యల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 30 జంక్షన్ లలో 50 శాతం పైగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని, జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా ప్రమాణాలు చేపడితే ప్రమాదాలు నియంత్రించవచ్చని అన్నారు.30 జంక్షన్ల వద్ద వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్, లేన్ మార్కింగ్, రాత్రి వేళల్లో సరిగ్గా కనిపించేందుకు ఏర్పాట్లు, ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్, సైన్ బోర్డ్స్, బ్లింకర్స్ ఏర్పాటు వంటి చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో 30 జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఒక వ్యక్తి చనిపోతే ఒక కుటుంబం తీవ్రంగా ప్రభావితం అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి జంక్షన్ ల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆరచవతీతీచ ఏ. పద్మశ్రీ, నేషనల్ హైవే ఇఇ యుగంధర్, పిడి దివ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టి.పీ. టి.ఎఫ్ క్యాలెండరును ఆవిష్కరించిన ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

- పి ఆర్ సి 50 శాతం ఫిట్మెంట్తో ప్రకటించాలి.
- కరీంనగర్ జిల్లా టి.పి.టి.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ డిమాండ్.
- డిపి టిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి తహశీల్దార్




కరీంనగర్/జమ్మికుంట/జనవరి 20/అక్షరం న్యూస్:- జమ్మికుంట మండల తహశీల్దార్ వెంకటరెడ్డి కార్యాలయం లో టి పి టి ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ మాట్లాడుతూ ప్రభుత్వము ఉద్యోగ ఉపాధ్యాయుల పైన మోయలేని భారాన్ని మోపుతూ పాఠశాలలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని, ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డి.ఎ లను ఇవ్వకపోవడం పి.ఆర్. సి ని ప్రకటించకపోవడం,రిటైర్మెంట్ అయినటువంటి ఉద్యోగులకు వారికి రావలసినటువంటి భత్యాలు ఇవ్వకపోవడం వల్ల ఉపాధ్యాయులు ఆందోళనతో అనారోగ్యం పాలు కావడం మరణించడం జరుగుతున్న ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని పాఠశాల పని వేళలను మార్చడం ద్వారా అసంబద్ధ పనివేళల వల్ల,ఉపాధ్యాయులు రోడ్డు ప్రమాదాల గురై మరణిస్తున్న ప్రభుత్వం కించిత్తు సానుభూతిని ప్రకటించడం లేదని వారు తెలియజేశారు. ప్రభుత్వము వెంటనే రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు వారికి రావాల్సిన బకాయిలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీ. ఏ లను వెంటనే ప్రకటించాలని, 50% ఫిట్మెంట్తో పి.ఆర్. సి ని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జమ్మికుంట మండల టి.పి.టి.ఎఫ్ అధ్యక్షులు కొండపాక తిరుపతి, ప్రధాన కార్యదర్శి పాక కుమారస్వామి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కోడిగూటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం గొప్ప అవకాశం



- రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- యూకే ఎన్జీవో, కృష్ణరాజు కుటుంబ సభ్యులకు అభినందనలు..
- మధిర పట్టణం దెందుకూరు లో యూకే,
- ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
- ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు
- మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి
- చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మధిర జనవరి 20 (అక్షరం న్యూస్)

వ్యాధిగ్రస్తులకు లండన్ నుంచి ప్రత్యేక వైద్యులు వచ్చి ఉచితంగా వైద్య సహాయం చేయడం గొప్ప అవకాశం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం కృష్ణంరాజు పుట్టినరోజు సందర్భంగా, మధిర పట్టణం దెందుకూరు లో యూకే, ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు మెమోరియల్ ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్స శిబిరాన్ని డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం మాట్లాడుతూ,లి షుగర్ వ్యాధిగ్రస్తులకు కాళ్లకు సంబంధించిన వ్యాధి సోకిన విషయం కూడా ఆ రోగులకు తెలియదని పరీక్షలు చేయిస్తేనే తెలుస్తుందని, ఉచిత మెడికల్ క్యాంపు ద్వారా షుగర్ వ్యాధిగ్రస్తులు ముందే జాగ్రత్త పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రముఖ కథానాయకుడు కృష్ణంరాజు జన్మదినం సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో వారి కుటుంబ సభ్యులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు ప్రసీద చిన్ననాటి నుంచి సేవాభావంతో తన నాన్నగారి పేరిట సేవలు అందిస్తున్న ఆమెను అభినందిస్తున్నట్లు, దీవిస్తున్నట్లు తెలిపారు. సినీ నటుడు కృష్ణంరాజు కుటుంబంతో తమ కుటుంబానికి మంచి స్నేహబంధం ఉందని కృష్ణరాజు కూతురు ప్రసీద తన కుమారుడు సూర్య విక్రమాదిత్య స్నేహితులు, ఆ స్నేహభావంతో మధిర నియోజకవర్గంలో పేదల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరగా వారు వెంటనే అంగీకరించి ఇక్కడికి వచ్చి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. మధిర నియోజకవర్గంలో పేదల సంఖ్య ఎక్కువగా ఉందని, వారికి వైద్య సహాయం భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలను ఈ క్యాంపు ద్వారా తెలియజేయడం ఆనందదాయకం అన్నారు. యునైటెడ్ కింగ్డమ్ లో ప్రసిద్ధ డాక్టర్ అయిన వేణు లండన్ నుంచి ఇక్కడికి వచ్చి సేవలందించడం గొప్ప విషయం అన్నారు. లండన్ వెళ్లి వేణు వద్ద చికిత్స చేయించుకోవాలంటే పెద్ద మొత్తంలో ఖర్చు, సమయం పడుతుందని, కానీ వారు నేరుగా మధిరకు వచ్చి ఎటువంటి ఖర్చు లేకుండా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, సూర్య విక్రమాదిత్య, కృష్ణంరాజు శ్రీమతి శ్యామలాదేవి, కృష్ణంరాజు కూతురు ప్రసీద, స్పెషాలిటీ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు





- రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- మధిర మున్సిపాలిటీలో నేడు పదివేల చీరల పంపిణీ..
- ఏడాదిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మధిర జనవరి/ 20 (అక్షరం న్యూస్)

స్వయం సహాయక సంఘాల మహిళకే కాకుండా అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ జరుగుతుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు డివిజన్లో డిప్యూటీ సీఎం చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళవారం నాడే మధిర మున్సిపాలిటీ పరిధిలో 10,272 చీరల పంపిణీ జరుగుతుందని తెలిపారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో ఐదు వేల మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నారని, మరో 5000 మంది చేరాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరితే వడ్డీ లేని రుణాలతో పాటు అనేక ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఏడాది కాలంలో పూర్తి అవుతాయని, సుచి శుభ్రత తో కూడిన నగరంగా మధిరను మార్చడమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్త ఇల్లు కట్టుకునేటప్పుడు ఇసుక, కంకర, సిమెంటు వస్తువులు పనులతో వాతావరణం గందరగోళంగా ఉంటుందని, ఇల్లు పూర్తయిన తర్వాత హాయిగా అనిపిస్తుందని అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల క్రమంలో కొంత ఇబ్బంది కలుగుతుందని అందరూ గుర్తించి, సహకరించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇళ్లలోని మరుగుదొడ్ల నుంచి వచ్చే కలుషిత నీరు పైపుల ద్వారా బయటికి పంపించి ట్రీట్మెంట్ చేస్తారని ఈ క్రమంలో రోడ్లు పగలగొట్టి మధ్యలో పైపులు వేయడం తప్పదని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర పట్టణం మొత్తం కొత్త సిసి రోడ్ల నిర్మాణం చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూలి, రేషన్ కార్డ్ ఆధారంగా మధిర పట్టణంలోని 22 వార్డుల్లో 10272 ఇందిరమ్మ చీరెల పంపిణీ మంగళవారం జరగనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క మహిళకు ఇంటింటికి తిరిగి ఇంటి వద్దనే ఇందిరమ్మ చీరెలు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళల ఆత్మగౌరవం పెంచి, ముందుకు వెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు

**భట్టి విక్రమార్కను సన్మానించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కళాశాల అధ్యాపకులు..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 వైరా (అక్షరం న్యూస్)

వైరా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో సుమారు మూడు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మరియు జూనియర్ కళాశాల అధ్యాపకులు సన్మానించారు. జూనియర్ కళాశాల నుండి 18 తరగతి గదిలో నిర్మాణానికి ఎమ్మెల్యే రామదాసు నాయక సిఫార్సు మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయడంతో మధిర నుండి ఖమ్మం వైపు వెళుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కళాశాల అధ్యాపకులు సన్మానించారు నాణ్యతలో ఎక్కడ రాజీ పడకుండా తరగతి గదులను నిర్మించాలని అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తానని అలాగే త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులంతా ఏకమై సమిష్టిగా పనిచేయాలని 20కి 20 వార్డులు కైవసం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. కన్నెగంటి నాగేష్. పాలేటి నరసింహారావు రాంపుడి రోశయ్య పొదిల హరినాథ్. ధర్నా రాజశేఖర్ గరిడేపల్లి కిషోర్.పమ్మి అశోక్. పల్లపు కొండలు దాసరి దానియల్. బత్తుల గీత గుడిపూడి సురేష్. పాల్గొన్నారు.

# బాలికల భద్రత కోసమే స్నేహిత కార్యక్రమం

- బాలికలు ఎలాంటి ఇబ్బందులకు గురైన వెంటనే ఫిర్యాదు చేయండి.
- హుజురాబాద్ డిప్యూటీ డీఎంహెచచవతీచ డాక్టర్ చందు



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 20/అక్షరం న్యూస్:

జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్నేహిత కార్యక్రమం పేజ్ 2 కార్యక్రమం మంగళవారం రోజున జమ్మికుంట మండలంలోని గంద్రపల్లి గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు హాజరై మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమం అనేది విద్యార్థులను ముఖ్యంగా బాలికలను శక్తివంతం చేయడానికి, రక్షించడానికి ఫోక్సో వంటి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని,విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని,మంచి స్పర్శ, చెడుస్పర్శ పట్ల అవగాహన కలిగి ఉండాలని, మంచి స్నేహితులను కలిగి ఉండాలని,ప్రతిపాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేసామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుంచి గానీ, బయట వ్యక్తుల నుంచి గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు వేయాలని చెప్పారు. ఈ ఫిర్యాదు పెట్టెను షీటీం బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు. బాలికల భద్రత అంటే కేవలం పోలీస్,ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని కుటుంబం,సమాజం విద్యావ్యవస్థ,సమానంగా బాధ్యత వహించాలని,ఎవరైనా బాలికలను వేధించిన,అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే డయల్ 100 ఫిర్యాదు చేయాలని తక్షణమే పోలీసులు స్పందిస్తారని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితిపై దృష్టి పెట్టాలని, పాఠశాలలలో భద్రతా వాతావరణం సృష్టించడం అందరి బాధ్యత అని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్నారు.

ఈ కార్యక్రమంలో గంద్రపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి తోట కవిత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందన,ప్రిన్సిపాల్ ఇందిర, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి, ఐసి పిఎస్ కోఆర్డినేటర్ రమేష్, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, పంచాయతీ సెక్రటరీ రాములు, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎనచవతీచం మణెమ్మ, ఆశా కార్యకర్త దీపిక,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

- 20 వార్డులకు 20 వార్డులు గెలవాలి ..
- నాయకులు కార్యకర్తలు అంతా ఏకమై పని చేయాలి ..
- కష్టపడి పని చేసే వారికి పదవులు
- వాటంతట అవే వెతుక్కుంటూ వస్తాయి...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి/20 /వైరా (అక్షరం న్యూస్)

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు అధ్యక్షత నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొన్నారు అనంతరం జరిగిన సభలో 20 వార్డుల నుండి ముఖ్య కార్యకర్తలు యొక్క అభిప్రాయాన్ని సేకరించి అనంతరం ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి పదవులు వాటి అంతట అవే వెతుక్కుంటూ వస్తాయని. అందుకు తన రాజకీయ ప్రస్థానమే ఉదాహరణ అని ఆయన అన్నారు. గతంలో ఎన్నో మార్లు ఎమ్మెల్యే టికెట్ ఆశించి బంగపడి టికెట్ రాకపోయినా పార్టీని నమ్ముకొని ఉన్నానని. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆయన తెలిపారు అలాగే పార్టీని నమ్ముకుని పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఎప్పుడూ ఉంటుందని. ఆయన అన్నారు. మున్సిపాలిటీలో 20 వార్డులు కైవసం చేసుకోవాలని అందుకు నాయకులు కార్యకర్తలు అందరూ ఏకమై పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అధిష్టానం అభ్యర్థిగా ఎవరిని ప్రకటిస్తే అతని గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అందరూ ఏకంగా పనిచేస్తే విజయం సులభం అవుతుందని ఆయన అన్నారు. అధికారం కోల్పోయి అడ్రస్ లేకుండా పోయిన కొందరు నాయకులు వైరాలో అవాకులు, చవాకులు పేలుతున్నారని వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తే ఆ పనులు కావంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన మాటను నూటికి నూరు శాతం అమలు చేస్తామని మరో ఆరు నెలల వ్యవధిలోనే మునిసిపాలిటీలో సై డ్రైనేజీలు సిసి రోడ్లు పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు. పట్టణ అధ్యక్షుడు ఏదునూరు సీతారాములు. మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైస్ చైర్మన్ ముళ్ళ పాటి సీతారాములు పొదిల హరినాథ్. రాంపుడు రోశయ్య. గరిడేపల్లి కిషోర్. పమ్మి అశోక్ . ధర్నా రాజశేఖర్ దాసరి డానియల్. గుడిపూడి సురేష్ బత్తుల గీత గుగులోత్ లక్ష్మీబాయి డాక్టర్ కాపా మురళి కృష్ణ మిట్టపల్లి శ్రీనివాసరావు. కొప్పు రావూరి శబరినాథ్. షేక్ అన్వర్. పెద్దప్రోలు లక్ష్మయ్య. కన్నెగంటి నాగేష్. తదితరులు పాల్గొన్నారు.



# ఇన్సూరెన్స్ పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి

**ఖమ్మం డిసిసిబి నాబార్డు డిడియం సుజిత్ కుమార్ ..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 /తల్లాడ (అక్షరం న్యూస్)

జిల్లా సహకార సొసైటీ బ్యాంక్ కల్పిస్తున్న ఇన్సూరెన్స్ పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం డిసిసిబి నాబార్డు డిడిఎం సుజిత్ కుమార్ సూచించారు. మంగళవారం తల్లాడ డిసిసిబి బ్యాంకు ఎదుట ఇన్సూరెన్స్ లు, లావాదేవీలపై ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, రూపే కార్డుల గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ ఇన్సూరెన్స్ లు చేరటం ద్వారా ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబ సభ్యులకి ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ డిసిసిబి మేనేజర్ కవిత, అసిస్టెంట్ మేనేజర్ ఉషా, ఎఫ్ ఎల్ సి మురళి మోహన్ రావు, మహిళలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన వనమా మణి కుమారి, పెరుమాళ్ళ పద్మావతి, రంగా సుశీల





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి/ 20 వైరా (అక్షరం న్యూస్)

జై వాసవి జై జై వాసవి.. ఆర్యవైశ్య కళ్యాణమండపం కమిటీ ఆధ్వర్యంలో

వాసవి మాత అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఉన్న అమ్మవారి విగ్రహానికి పండితులచే అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకం అనంతరం లలితా సహస్రనామం హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది..ఈ కార్యక్రమం అనంతరం మైసూర్ దత్తపీఠం

వారి నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీల్లో మైలవరపు శ్రీలక్ష్మి బంగారు పతకం సాధించిన సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులచే సత్కారం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్ ను వనమా మణి కుమారి, పెరుమాళ్ళ పద్మావతి, రంగా సుశీల చే ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం గౌరవ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు , అధ్యక్షులు. డాక్టర్. పెరుమాళ్ళ కృష్ణమూర్తి , కోశాధికారి మిట్టపల్లి వెంకటరమణ, వాసవి డైమండ్ క్లబ్ అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి వజినేపల్లి రవి , వైరా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షుడు ధారా వెంకటకృష్ణ మహిళా అధ్యక్షురాలు బొగ్గవరపు సునీత, అను మోలు కుమారి, గజ్జల కృష్ణమూర్తి, రంగా సింహాద్రి గజ్జల భాస్కర్, భువనగిరి సతీష్, గ్రంధి విశ్వేశ్వరరావు, అవినాష్, సాయి నిఖిల్, కొల్లా వెంకట రాంబాబు, సముద్రాల మురళీకృష్ణ, బండారు భాస్కరరావు , అనుములు భాస్కరరావు, జిల్లారాంబాబు, చెడే కృష్ణ, పెరుమాళ్ళ ప్రసాదు, కేశ జనార్ధన్, తెల్లాకుల సందీప్, కటకం శివకృష్ణ, గజ్జల మణికుమారి కొనతం గీత, రంగా సుశీల, తడికమళ్ళ శ్రీదేవి,

రాయపూడి ఉష,నాళ్ళ మల్లేశ్వరి, దారా సుజాత, మిట్టపల్లి అరుణ, వాసవి మాత భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# మా సినిమా చూసి 23మంది ఆత్మహత్య విరమించుకున్నారు

**గుజరాతీ సినిమా సహీ..డైరెక్టర్ వెల్లడి**

గతేడాది చివర్లో గుజరాతీలో విడుదలై దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చిత్రం 'లాలో కృష్ణ సదా సహాయతే'. ఎలాంటి అంచనాలు లేకుండా చిన్న చిత్రంగా వచ్చిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించడమే కాకుండా, ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపింది. అదేంటీ అనుకుంటున్నారు. తాజాగా ఈ సినిమా గురించి దర్శకుడు అంకిత్ సఖియా ఒక ఆసక్తికరమైన, కదిలించే విషయాన్ని పంచుకున్నారు. ఏంటంటే.? 'మొదట్లో ఈ సినిమాకు పెద్దగా ఆదరణ లభించలేదు, కానీ మౌత్ టాక్‌తో బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి ఈ సినిమాను గుజరాతీకే పరిమితం చేయకుండా దేశవ్యాప్తంగా హిందీలో కూడా విడుదల చేయాలని నిర్ణయించాం. అంతేకాకుండా, సినిమా చూసిన ఒక వ్యక్తి తన వద్దకు వచ్చి రూ. 5000 బహుమతిగా ఇచ్చాడని, ఆ సంఘటన తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు.షాకింగ్ విషయం ఏంటీ అంటే ఈ సినిమా చూసిన తర్వాత జీవితంపై విరక్తి పెంచుకున్న 23 మంది తమ ఆత్మహత్య ఆలోచనలను విరమించుకున్నారు.

# ప్రజాస్వామ్యానికి సవాళ్లు విసురుతున్న కార్పొరేట్ శక్తులు





- సరికొత్త సందేశాన్ని ఇచ్చిన సాయుధ పోరాటం..
- లౌకిక ప్రజాతంత్ర శక్తుల ఐక్యత..
- సిపిఐ జాతీయ సెమినార్లో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 (అక్షరం న్యూస్)**

ఖమ్మం : ప్రజాస్వామ్యానికి కార్పొరేట్ శక్తులు సరికొత్త సవాళ్లు విసురుతున్నాయని, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల చేతిలో బంధీగా మారిందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు. మతాన్ని అడ్డుపెట్టుకుని లబ్ది పొందేందుకు కార్పొరేట్, ఫాసిస్టు శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన తెలిపారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన నేటి భారతదేశం వామపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై ఖమ్మం ఎసచవతీటీచర్ గార్డెన్స్లో జరిగిన సెమినార్లో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ప్రజాస్వామ్యాన్ని బిజెపి నేతృత్వంలోని మతతత్వ శక్తులు నిర్వీర్యం చేస్తున్నాయని ఆర్థిక సామాజిక అంశాలను పక్కదారి పట్టిస్తున్నాయన్నారు. లౌకిక ప్రజాతంత్ర శక్తుల ఐక్యతతోనే మతతత్వ శక్తులను అడ్డుకోగలమని ఆయన స్పష్టం చేశారు. దేశంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా వామపక్షాలు ఐక్యంగా కదలాలని మార్క్స్ చెప్పినట్లుగా వర్గ పోరాటాల ద్వారానే సమసమాజం -నిర్మితమవుతుందని మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. భారతదేశంలో ప్రస్తుతం పార్లమెంటు వ్యవస్థ ప్రశ్నార్థకమైందని ఒక పక్క ఫాసిస్టు వ్యవస్థ, మరోపక్క కార్పొరేట్ ఈ దేశాన్ని చిన్నాభిన్నం చేయాలని ప్రత్నిస్తున్నాయని ఇటువంటి సమయంలో వామపక్షాలు బలపడటం ఈ దేశానికి అవసరమన్నారు. ఖమ్మం జిల్లా అనేక భావాజాలకు నిలయంగా ఉందని అదే సమయంలో అతిథ్యం అందించడంలో ఖమ్మం ముందు వరుసులో ఉంటుందని వామపక్షాలకు బలమైన కేంద్రం ఖమ్మంలో జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం వామపక్ష జాతీయ నేతలు హాజరుకావడం సంతోషకరమన్నారు. వందేళ్ల సిపిఐ చరిత్రలో ఎన్నో అటుపోట్లు ఉన్నాయని విక్రమార్క తెలిపారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో సిపిఐ ప్రముఖ భూమిక పోషించిందని ఆయన తెలిపారు. 1947లో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్ర్యం రాలేదని ఇక్కడి నిజాం రాజును కూల్చడానికి కమ్యూనిస్టులు సాయుధ పోరాటం చేశారని ఆ పోరాటం ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. తెలంగాణలో భూమి కోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం పోరాడడంతో పాటు దున్నేవానికే భూమి దక్కాలని కమ్యూనిస్టులు పోరాడారని మహత్తర పోరాటాలతో విలసిల్లిన నేల తెలంగాణ అని ఆయన తెలిపారు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో ఏ ఇంటి తలుపు తట్టిన ఒక వీరగాథ వినిపిస్తుందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ కౌలుదారి చట్టాన్ని, భూ -సంస్కరణ చట్టాన్ని, 20 సూత్రాల ఆర్థిక పథకాన్ని, బ్యాంకుల జాతీయ కరణతో పాటు ఇటీవల కాలంలో సమాచార హక్కు చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కూడా కాంగ్రెస్ తీసుకు వచ్చిందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య రక్షణ కర్తవ్యాలుగా వామపక్షాలు ఇతర లౌకిక శక్తులు కలిసి పనిచేయాలన్నారు. ఇప్పటికే హక్కులు హరించబడుతున్నాయని ఓటు హక్కు సైతం ప్రమాదంలో పడిందని ఆయన తెలిపారు. ఈ దేశంలో కాంగ్రెస్, వామపక్షాలు కలిసి సుదీర్ఘకాలం పయనించాల్సిన అవసరం ఉందని ఆ దిశగా కార్యాచరణ చేపట్టాలని -విక్రమార్క తెలిపారు. ఈ సందర్భంగా వందేళ్ల సిపిఐ సిడిని భట్టి విక్రమార్క ఆవిష్కరించారు.

# సింగరేణిలో 'సైట్ విజిట్' దందాపై సమగ్ర విచారణ చేపట్టాలి



- కాంగ్రెస్ సర్కార్ 'గోల్డెన్ డక్'..
- టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 20 / అక్షరం న్యూస్ -:

కొత్తగూడెం సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి బొగ్గు గనుల్లో వేల కోట్ల దోపిడీ సింగరేణి సంస్థను ఇప్పుడు దొంగలు కాదు, 'గజదొంగలు' పడి దోచుకుంటున్నారని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆరోపించారు. టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో సైట్ విజిట్ దందాకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. ఇది కాంగ్రెస్ సర్కార్ కు గోల్డెన్ డక్ గా మారిందని విమర్శించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన 'సైట్ విజిట్ సర్టిఫికేట్' క్లాజ్ ఇప్పుడు దేశీయ బొగ్గు పరిశ్రమలోనే అతిపెద్ద కుంభకోణానికి కేంద్ర బిందువుగా మారిందని వ్యాఖ్యానించారు.ఇది కేవలం ఒక నిబంధన కాదని, తమకు కావాల్సిన వారికి కాంట్రాక్టులు కట్టబెట్టేందుకు గీసిన ఒక 'మాస్టర్ స్కెచ్' మాత్రమేనన్నారు. సాధారణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో మట్టి తొలగింపు పనులకు టెండర్లు పిలిచినప్పుడు సాంకేతిక, ఆర్థిక అర్హతలే ప్రామాణికంగా ఉంటాయన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం రామగుండం ఓసీపీ నుంచి మొదలుపెట్టి, నైనీ ఎండిఓ టెండర్, తాజాగా మణుగూరు పీకే ఓసీపీ వరకు ప్రతి చోటా ఈ 'సైట్ విజిట్ సర్టిఫికేట్' క్లాజును అస్త్రంగా వాడుకుంటోందని ఆరోపించారు. నిబంధనల ప్రకారం టెండర్ వేసే కంపెనీ ప్రతినిధి ముందుగా గనిని సందర్శించి, అక్కడి అధికారుల నుంచి సర్టిఫికేట్ పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు.అసలు తిరకాసు ఏమిటంటే ఏ కంపెనీకి సర్టిఫికేట్ ఇవ్వాలి, ఎవరికి ఇవ్వకూడదు అనేది పూర్తిగా అధికారుల (లేదా వారి వెనుక ఉన్న రాజకీయ నేతల) చేతుల్లోనే ఉంటుందని వివరించారు. కాంగ్రెస్ నేతలకుగోల్డెన్ డక్ గా మారిందని ఆరోపించారు.తమకు 'నజరానాలు' అర్పించిన కంపెనీలకే గేట్ పాస్ ఇచ్చి, మిగిలిన హేమాహేమీ కంపెనీలను టెండర్ ప్రక్రియ నుంచే తప్పిస్తున్నారని విమర్శించారు. అందుకే దీనిని కాంగ్రెస్ నేతల 'గోల్డెన్ డక్' గా అభివర్ణించక తప్పదన్నారు.

నైనీ ఎండిఓ టెండర్ విషయంలోకాంగ్రెస్ గ్రూపుల మధ్య 'వాటాల' యుద్ధంగా మారిందని ఆరోపించారు.ఒడిశాలోని నైనీ బొగ్గు గని ఎండిఓ టెండర్ వ్యవహారం కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలను రోడ్డున పడేసిందని వ్యాఖ్యానించారు.ముఠా తగాదాలుగా మారిఈ వేల కోట్ల కాంట్రాక్టును తమ అనుచరులకు ఇప్పించుకునే క్రమంలో ఇద్దరు కీలక మంత్రుల వర్గాల మధ్య తీవ్రస్థాయిలో పోటీ నెలకొందని ఆరోపించారు.ఫియాస్కో లొ ఒక వర్గం చక్రం తిప్పాలని చూస్తే, వాటా దక్కని మరో వర్గం ఈ స్కామ్?ను బయటపెట్టిందన్న సమాచారం బహిరంగంగానే వినిపిస్తుందన్నారు. ఈ ' ఎండిఓ టెండర్ ' గొడవ కారణంగానే చివరకు ప్రభుత్వం దిగివచ్చి టెండర్లను రద్దు చేయాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు.బీజేపీ మౌనం వెనుక లోపాయికారీ ఒప్పందమా? ఉందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో ఏ చిన్న అవకాశం దొరికినా విరుచుకుపడే బీజేపీ, ఇంతటి భారీ కుంభకోణంపై ఎందుకు మౌనంగా ఉందనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉందన్నారు.బీజేపీకి కూడా ఇందులో భాగమేమైనా ఉందా అని ఆయన తన అనుమానాన్ని వ్యక్తం చేశారు. సింగరేణిలో జరుగుతున్న ఈ దోపిడీలో బీజేపీకి కూడా వాటాలు అందుతున్నాయా? లేక ఢిల్లీ స్థాయిలో పెద్దల ఒప్పందాలు ఏమైనా జరిగాయా? అని కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ పరిధిలో ఉన్న అంశం కావడంతో బీజేపీ మౌనం అనేక అనుమానాలకు తావిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కుంభకోణం తీవ్రత దృష్ట్యా ప్రతిపక్షాలు, విశ్లేషకులు పలు విధాలుగా ప్రశ్నలు ప్రభుత్వం ముందు ఉంచాయన్నారు. శ్వేతపత్రం ఇవ్వాలని, రామగుండం నుంచి మనుగూరు వరకు జరిగిన 4-5 ప్రధాన టెండర్లలో ఎవరెవరికి 'సైట్ విజిట్ సర్టిఫికేట్' ఇచ్చారో సింగరేణి మేనేజ్మెంట్ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సిబిఐ,/సిట్ ద్వారా దర్యాప్తు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వేసే సిట్ పై నమ్మకం లేదని, కేంద్ర సంస్థ అయిన సిబిఐ లేదా హైకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, టెండర్ల నిబంధనలను మార్చిన అధికారులు, వారిని ప్రభావితం చేసిన రాజకీయ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రయ్య, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్, అరుణ్ పిట్ సెక్రటరీ సూరజ్, వెంకటేశ్వర్లు, రాంబాబు, అమరేందర్, అనుదీప్, రాజేష్, అన్వార్, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

# కార్పొరేట్ ఆశా వహుల నుండి అప్లికేషన్‌లు తీసుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు..





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 20 / అక్షరం న్యూస్ - :

ఛాన్స్ ఇస్తే కార్పొరేటర్ గా గెలుస్తామంటు అప్లికేషన్ ఇచ్చేందుకు వచ్చిన పలువురు కాంగ్రెస్ డివిజన్ నాయకుల నుండి జిల్లా పార్టీ కార్యాలయంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు దరఖాస్తులు తీసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా పార్టీ జెండా మోసిన తమకు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అవకాశం కల్పించాలంటు పోటీ పడుతున్న వారి నుండి అప్లికేషన్ లు స్వీకరించిన నాగా సీతారాములు అర్హులైన వారికి పార్టీ బి ఫామ్ ఇస్తుందన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలని, అధిష్టానం సర్వే ద్వారా అభ్యర్థుల ఎంపికను నిర్ణయిస్తుందని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కదం తొక్కుదామని, ప్రజా ప్రభుత్వంలో పేదల కోసం తీసుకొచ్చిన పథకాలు అమలు చేస్తున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు.



## ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే సురక్షిత జీవితం: మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్

- ఆటో, లారీ డ్రైవర్లకు "అరైవ్--అలైవ్" కార్యక్రమంపై అవగాహన
- గత ఏడాది జిల్లాలో ప్రమాదాల వల్ల 150 మంది మృతి: డీసీపీ ఆవేదన




?మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /జనవరి 20/అక్షరం న్యూస్ –

రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే తమ కుటుంబాలకు భద్రత ఉంటుందని మంచిర్యాల జిల్లా డీసీపీ ఏ. భాస్కర్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్--అలైవ్" కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్?లో ఆటో, లారీ డ్రైవర్లు మరియు వాహన యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, గత ఏడాది జిల్లాలో జరిగిన వివిధ రోడ్డు ప్రమాదాల్లో సుమారు 150 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణలో వాహనదారుల పాత్ర కీలకమని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. ?నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు:మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని డీసీపీ హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, ఇన్?స్పెక్టర్ ప్రమోద్ రావు, ఆర్టీఓ గోపీనాథ్, పలువురు పోలీస్ అధికారులు, వైద్యులు, విద్యార్థులు మరియు రవాణా రంగ సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు.

## వైరా మున్సిపల్ చైర్ పర్సన్ బరిలో య డ్లపల్లి వనజ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 /వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపల్ చైర్ పర్సన్ రేసులో ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్లపల్లి వీరయ్య చౌదరి సతీమణి శ్రీమతి ఎడ్లపల్లి వనజ చైర్పర్సన్ బరిలో ఉన్నారు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా గా వనజ పని చేశారు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీలో చురుకైనా నాయకత్వం లక్షణం కలిగిన వనజ గడచిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజయం కోసం ఆమె ఎంతో కృషి చేశారు కాంగ్రెస్ పార్టీలో ఆమెభర్తఅడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తమ వంతు పాత్ర వహించారు. మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రలో మధిర వైరా నియోజక వర్గాలో ఆమె పాల్గొన్నారు. మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్ ప్రస్తుత జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కుటుంబానికి ఎంతో సన్నిహితంగాఉంటున్నారు. విద్యావంతురాలుఅయినవనజ సమస్యల పట్ల అవగాహనతోవ్యక్తి మున్సిపల్ బరిలో ఉంటే అభివృద్ధి మరింతగా ముందుకు సాగుతుందని పలువురు తెలుపుతున్నారు. ఏది ఏమైనప్పటికీ మల్లు భట్టి విక్రమార్క కుటుంబానికి దగ్గరగా ఉన్న వనజ రాజకీయ ప్రాధాన్యత కూడా కలిసి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఒకే రోజు రెండు భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్‌లు..!

టోర్నీ ఏదైనా సరే భారత్, పాకిస్తాన్ జట్లు తలపడుతున్నాయంటే వచ్చే కిక్కే వేరు. ఇరు దేశాల అభిమానులే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ ఫ్యాన్స్ సైతం భారత్ వర్సెస్ పాక్ మ్యాచ్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు అన్న సంగతిని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక ఇప్పుడు అందరి దృష్టి ఫిబ్రవరి 15 పైనే ఉంది. ఎందుకంటే ఆ రోజు టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్, పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి. అయితే.. అదే రోజు మరో భారత్ వర్సెస్ పాక్ మ్యాచ్ కూడా జరగనుంది. తొలి మ్యాచ్ లో పురుషుల జట్లు తలపడనుండగా రెండో మ్యాచ్ మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌లో భాగంగా జరగనుంది. మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ షెడ్యూల్‌ను ఆసియా క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసింది. థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్ వేదికగా ఫిబ్రవరి 13 నుంచి 22 వరకు మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత మహిళల-ఏ జట్టుతో పాటు మరో ఏడు జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. తొలి మ్యాచ్ ఫిబ్రవరి 13న జరగనుంది. యూఏఈ, నేపాల్ జట్లు తలపడనున్నాయి. జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. భారత్, పాకిస్తాన్‌లతో పాటు యూఏఈ, నేపాల్ జట్లు గ్రూప్-ఏలో ఉండగా, బంగ్లాదేశ్, శ్రీలంక, మలేషియా, థాయిలాండ్ జట్లు గ్రూప్-బిలో ఉన్నాయి.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 వైరా (అక్షరం న్యూస్)

వైరా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే

క్యాంపు కార్యాలయం వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక ప్రారంభించారు. వైరా ఎస్సై పుప్పాల రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రోడ్డుభద్రత అవగాహన కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ప్రయాణించండి జీవించండి. అని నినాదంతో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరగమని ఆయన అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆయన తెలిపారు. ప్రమాదాలు నివారిస్తే ప్రతి కుటుంబం ఆనందంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై పుప్పాల రామారావు. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పి సి సి కార్యదర్శి కట్ల రంగన్న. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు. మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. రాంపుడి రోశయ్య. పొదిల హరినాథ్ పాలేటి నరసింహారావు కన్నెగంటి నాగేష్ డాక్టర్ కాపా మురళీకృష్ణ గరిడేపల్లి కిషోర్ పమ్మి అశోక్ ధర్నా రాజశేఖర్. చెరుకూరి కిరణ్. దాసరి దానియల్. మిట్టపల్లి నాగి. బీడీకే రత్నం. పెద్దప్రోలు లక్ష్మయ్య. మాజీ కౌన్సిలర్ బత్తుల గీత. గుడిపూడి సురేష్. వీరంశెట్టి సీతారాములు. తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలు చెక్కులు పంపిణీ



### చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 /వైరా ( అక్షరం న్యూస్)

వైరా మున్సిపల్ కార్యాలయం నందు వైరా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ మహిళా సంఘాలకు సుమారు ఒక కోటి 54 లక్షల రూపాయల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే రామదాసు నాయక్ పంపిణీ చేశారు. మెప్మా టిఎంసి సుజాత అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. మహిళలను లక్షాధికారులు చేయాలని ఉద్దేశంతో ప్రజాపాలనలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇతన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గతంలో పరిపాలించిన టిఆరచవతీతీచస్ మహిళలను మోసం చేసిందని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు. ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇల్లు వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీ అని గతంలో ప్రైవేటు ఫైనాన్స్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు డబ్బులు తీసుకుని ఆత్మహత్యలు చేసుకున్న వారు చాలామంది ఉన్నారని రాష్ట్రంలో పేదవారు అప్పులు పాలు కాకుండా మహిళలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి మహిళలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసిందని ఆయన అన్నారు. పదేళ్లలో టిఆరచవతీతీచస్ కనీసం ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని 10 ఏళ్లలో మునిసిపాలిటీ పరిధిలో ఒక్కరికైనా ఇల్లు మంజూరు చేశారా అని. కేవలం రెండేళ్లలోనే ఒక మునిసిపాలిటీ పరిధిలోనే 500 ఇల్లు మంజూరు చేశామని ఆయన అన్నారు. మరో రెండు నెలలో మరో 500 ఇల్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. 20 వార్డులలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న. జడ్పీ సీఈవో దీక్ష రైనా. మెప్మా టిఎంసి సుజాత. మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారావు పట్టణ అధ్యక్షుడు ఏదునూరి. సీతారాములు మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. ధర్నా రాజశేఖర్ మున్సిపల్ కమిషనర్ గురు లింగం తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలి డిప్యూటీ సీఎం

- రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన సిడి ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 20 వైరా (అక్షరం న్యూస్) 37 జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా వైరా రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ. వరప్రసాద్ ఆధ్వర్యంలోరహదారి భద్రత అవగాహనా పాటల సిడిని ఏర్పాటు చేశారు. జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ తో కలిసి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిడి ని ఆవిష్కరించారు.? ఈ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ .రహదారి భద్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రూపొందించిన పాటల సిడిని ఏర్పాటు చేసినందుకు రవాణా శాఖ అధికారులను అభినందించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలని సూచించారు. కళాకారుల పాటల ద్వారా ప్రజలను ప్రమాదాల నుండి నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ నెంబర్ జి.వెంకన్న, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్. స్వర్ణలత, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్, ఎల్ రాజశేఖర్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు, కే స్పార్టకస్, రవిచంద్ర, దినేష్, సుమలత, గాయకుడు ఎం .గోవిందు, సిబ్బంది పాల్గొన్నారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609